విశాలాంధ్ర
→ విశాఖపట్నం
→ అనకాపల్లి
→ అల్లూరి సీతారామరాజు

రాష్ట్రంలో నియంత పాలన

సీపీఐ జిల్లా కార్యదర్శి బాలేపల్లి

విశాలాంధ్ర - రోలుగుంట: గడిచిన నాలుగున్నరేళ్లుగా ప్రతిపక్షాలకు అపాయింట్మెంట్ ఇవ్వని ముఖ్యమంత్రిగా జగన్ చరిత్రలో నిలిచిపోయారని సీపీఐ జిల్లా కార్యదర్శి బాలేపల్లి వెంకటరమణ అన్నారు. మండలంలోని గడపాలెం గ్రామంలో మండల సమితి సమావేశం కామ్రేడ్ నీలాపు శ్రీను అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా బాలేపల్లి మాట్లాడుతూ రాష్ట్రంలో పాలన అనేదే లేకుండా పోయిందని, 144వ సెక్షన్, 30 యాక్టులతో ప్రజలను భయభ్రాంతులకు గురిచేస్తున్నారని విమర్శించారు. మోడీ అధికారం కోసం కులమతాల మధ్య విద్వేషాలు రెచ్చగొడుతున్నారని, మణిపూర్ రాష్ట్రంలో మతకల్లోలాలు సృష్టించి గిరిజనులు సాగు భూములను ఆదాని కంపెనీకి దోచి పెట్టేందుకే అల్లర్లు సృష్టించారన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు డబుల్ ఇంజిన్ సర్కారులా పనిచేస్తున్నాయని వీటిని సాగనంపకపోతే రాజ్యాంగంనకు పెను ముప్పు వాటిల్లుతుందని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నుండి 7 పర్యాయములు విద్యుత్ ఛార్జీలు పెంచారని, పక్క రాష్ట్రాల్లో ప్రభుత్వాలను స్మార్ట్ మీటర్ 7500 ఉంటే మన రాష్ట్రంలో 32000కు రైతులకు కట్టబెట్టేందుకు రాష్ట్ర ప్రభుత్వం పూనుకుందని అన్నారు. ఈ సమావేశంలో జిల్లా కార్యవర్గ సభ్యులు జి.గురుబాబు, మండల కార్యదర్శి మూలపర్తి పాదాలు, మళ్ళి పోతురాజు, దేవుడు, ఊడి అప్పారావు, వరలక్ష్మి, రత్నం తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు మరమ్మతులు చేపట్టండి

విశాలాంధ్ర - పెందుర్తి: నగర పరిధిలో అత్యంత రద్దీగా ఉండే పెందుర్తి నుండి ఎన్ఏడీ వరకు గల రోడ్డు చాలాచోట్ల శిధిలమై తరుచు ప్రమాదాలు జరుగుతున్నాయని సీపీఐ పెందుర్తి శాఖ కార్యదర్శి అసిరినాయుడు, భర్దన్ నగర్ కార్యదర్శి అన్నపూర్ణ ఆవేదన వ్యక్తం చేశారు. ఈ రోడ్డును బాగుచేసి ప్రయాణికుల కష్టాలను గట్టెక్కించాలని కోరుతూ జీవీఎంసీ జోన్-8 కమిషనర్ మల్లయ్యనాయుడుకు వారు సోమవారం వినతిపత్రం సమర్పించారు. ఈ ప్రాంతంలో అనేక చోట్ల పెద్దపెద్ద గోతులు ఏర్ప డ్డాయని చాలాసార్లు ప్రమాదాలు జరిగాయని అయినా అధికారులు పట్టించు కోకపోవడం దారుణమని ఆరోపించారు. రోడ్డుకు మరమ్మతులు చేసి ప్రమాదాలను నివారించాలని జోనల్ కమిషనర్‌ను వారు కోరారు. కార్యక్రమంలో పలువురు సిపిఐ కార్యకర్తలు ఉన్నారు.

జగనన్న సురక్ష క్యాంపులను సద్వినియోగం చేసుకోవాలి

విశాలాంధ్ర - విశాఖ కలెక్టరేట్: రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన 'జగనన్న ఆరోగ్య సురక్ష' వైద్య శిబిరాలను పేదలు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ డా ఎ మల్లికార్జున పేర్కొన్నారు. 'జగనన్న ఆరోగ్య సురక్ష'లో భాగంగా జీవీఎంసీ 28వ వార్డు భానోజీ నగర్ పట్టణ ప్రాథమిక ఆరోగ్య వైద్యశాల వద్ద సోమవారం మెడికల్ క్యాంపు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ క్యాంపు సమయంలో స్పెషలిస్ట్ వైద్యుల సమక్షంలో పరీక్షలు చేసి మందులు అందిస్తున్నామని తెలిపారు. విశాఖలో 200కు పైగా క్యాంపులు నిర్వహించనున్నట్లు తెలిపారు. ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా వైద్య సేవలు అందించేలా చర్యలు తీసుకోవాలని డీఎంహెచ్ఓకి సూచించారు. ఈ కార్యక్రమంలో డీఎంహెచ్ఓ పి.జగదీశ్వరరావు, జోనల్ కమిషనర్ పి.శివప్రసాద్, కార్పొరేటర్ అప్పల కొండ, వైద్య శాఖ సిబ్బంది, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

అప్పన్న నిత్యాన్నదానానికి విరాళం

విశాలాంధ్ర - సింహాచలం: సింహాచలం శ్రీ వరాహలక్ష్మీ నృసింహ స్వామివారి నిత్యాన్నాదానంకు అనకాపల్లి జిల్లాకు చెందిన మల్ల రామకోటేశ్వర దంపతులు రూ.1,00,116/-లు, విశాఖకు చెందిన బి.అశ్విని దంపతులు లక్ష రూపాయలు విరాళంగా అందజేశారు. ఈ మేరకు ఆలయ కార్యనిర్వహణాధికారి శ్రీనివాసమూర్తి, దేవస్థానం సిబ్బందికి విరాళ మొత్తాన్ని అందజేశారు. అనంతరం స్వామి వారిని దర్శించుకున్నారు.

దేవీ నవరాత్రుల రాట ఉత్సవం

విశాలాంధ్ర - ఆనందపురం: మండలం లోడగలవానిపాలెం గ్రామ పంచాయతీలో దేవీ నవరాత్రుల ఏర్పాటుకు సర్పంచ్ లోడగల రాజేశ్వరి రమణ దంపతులు ఆధ్వర్యంలో ఉత్సవ కమిటీ సభ్యులు ముహూర్తపు రాట వేశారు. సోమవారం పురోహితులు సాయి శర్మ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించి గ్రామ సర్పంచ్ పెద్దలు సమక్షంలో రాటవేశారు. ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ సభ్యులు, గ్రామ పంచాయతీ వైసీపీ ప్రెసిడెంట్ లోడగల అప్పలనాయుడు, మాజీ ఎంపీటీసీ లోడగల వెంకట్రావు, బమ్మిడి శ్రీధర్ (తారక్), లోడగల సన్యాసి, లోడగల సురేష్ కుమార్, లోడగల శ్రీను, లోడగల రాము, గొలగాని అప్పారావు, అలబోయిన రమణ, ముద్దాడ సన్యాసిరావు, గొలగాని సన్యాసి, నమ్మి శ్రీను, లోడగల ముసలి నాయుడు తదితరులు పాల్గొన్నారు.

పోషకాహారంతో సంపూర్ణ ఆరోగ్యం

విశాలాంధ్ర - డుంబ్రిగూడ: గర్భిణీలకు, బాలింతలకు ప్రభుత్వం అందించే పోషక విలువలతో కూడిన పోషక కిట్ల సద్వినియోగంతోనే సంపూర్ణ ఆరోగ్యం పొందగలమని మండల వైస్ ఎంపీపీ శెట్టి ఆనందరావు సూచించారు. మండలంలోని కండ్రుమ్ పంచాయతీ పరిధిలోనున్న సరాయి గ్రామంలో గల అంగన్వాడి కేంద్రంలో గర్భిణీలు, బాలింతలకు వైయస్సార్ పోషక కిట్లను సోమవారం పంపిణీ చేశారు. అంగన్వాడీల ద్వారా అందించే పోషకాహారాలను ప్రతి ఒక్క గర్భిణీ, బాలింతలు, చిన్నారులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ కార్యకర్త రేఖమ్మ, ఆయా సీతమ్మ, వార్డు మెంబర్ ముద్దుల కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

కోనాపురంలో జగనన్న సురక్ష ఏర్పాటు చేయాలి

విశాలాంధ్ర - అనంతగిరి: కోనాపురం పంచాయతీ కేంద్రంలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్ర మం ఏర్పాటు చేయాలని సర్పంచ్ గు బాయ్ అప్పలమ్మ కోరారు. రెండు పంచాయతీలు కలిపి బుర్ర వద్ద ఏర్పాటు చేయటం వలన తమ పంచాయతీ ప్రజలు అక్కడికి చేరుకునేందుకు వ్యయ ప్రయాసలు పడాల్సి వస్తుందని అందువలన కోనాపురం పంచాయతీ కేంద్రంలో ఏర్పాటు చేయాలన్నారు.

పోరాట యోధుడు కాన్షిరాం

విశాలాంధ్ర - కె.కోటపాడు: డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ వారసత్వాన్ని అంది పుచ్చుకొని చివర వరకు పోరాడిన యోధుడు కాన్షీరాం అని బహుజన సమాజ్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కరణం తిరుపతిరావు కొనియాడారు. స్థానిక ఏ.కోడూరు ఎస్సీ కాలనీ అంబేద్కర్ విగ్రహం వద్ద సోమవారం కాన్షిరాం 17వ వర్ధంతి సందర్భంగా చిత్రపటానికి పూల మాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అనేక సంవత్సరాలుగా మానవ హక్కులకు దూరంగా ఉన్న పీడిత జనాలకు విముక్తి చేయడం కొరకు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ తన జీవితం చివర వరకు పోరాడారని, ఆయన వారసత్వాన్ని అందిపుచ్చుకొని మరణించే ఆయన ఆశయాలను ప్రజల్లోకి తీసుకువెళ్లిన కాన్షిరాంను బహుజనులు మరిచిపోకూ డదన్నారు. ఈ కార్యక్రమంలో అనకాపల్లి జిల్లా అధ్యక్షుడు గుడే చిన్నారావు, కార్యదర్శి పరవాడ అప్పారావు, మాడుగుల నియోజకవర్గం అధ్యక్షులు పల్లా అప్పలస్వామి, గోకడ సన్యాసినాయుడు, కె.అప్పలరాజు, రామచంద్రరావు, గోటువాడ సుహాసిని, శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

నాడు నేడు పనులు వేగవంతం చేయాలి

కలెక్టర్ సుమిత్ కుమార్

విశాలాంధ్ర బ్యూరో - పాడేరు: రెండవ విడతలో మంజూరు చేసిన మన బడి నాడు నేడు పనులు వేగంగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ ఆదేశించారు. పూర్తి చేసిన పనులకు సంబంధించిన బిల్లులు సకాలంలో ఆన్‌లైన్లో నమోదు చేయాలని స్పష్టం చేశారు. కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఇంజనీరింగ్ అధికారులు, మండల విద్యాశాఖాధికారులు, సహాయ గిరిజన సంక్షేమాధికారులతో సోమవారం మనబడి నాడు నేడు రెండవ విడత పనుల పురోగతిపై సమీక్షా సమావేశం నిర్వహించారు. నాడు నేడు పనులకు నిధుల కొరత లేదని జాప్యం చేయకుండా పనులు చేయాలన్నారు. పాఠశాలల వారీగా డ్రాపౌట్ల విద్యార్థుల వివరాలు ఇవ్వని విద్యాశాఖాధికారులపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ సమావేశంలో జిల్లా విద్యాశాఖాధికారి బి. గౌరీ శంకరరావు, గిరిజన సంక్షేమ శాఖ ఇఇ డి.వి.ఆర్.ఎం.రాజు, సమగ్ర శిక్ష ఏపీఓ ఎస్.ఎల్.ఎన్.పాత్రుడు తదితరులు పాల్గొన్నారు.

చంద్రబాబు అరెస్టుపై నల్లబెలూన్లతో వినూత్న నిరసన

విశాలాంధ్ర - వి.మాడుగుల: మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు అక్రమ అరెస్టుకు నిరసనగా మాడుగుల నియోజకవర్గం ఇన్చార్జి పివిజి.కుమార్ అధ్వ ర్యంలో సోమవారం నల్ల బెలూన్స్ పట్టుకొని వినూత్నంగా నిరసన తెలిపారు. ఈ సందర్భంగా కుమార్ మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు మీద అవినీతి మచ్చ మోపాలని నెపంతో ఈ దుర్మార్గపు ముఖ్యమంత్రి సైకో జగన్ వ్యూహరచన చేసి అధికారాన్ని వాడుకుంటూ చంద్రబాబు మీద అవినీతి మచ్చ మోపాలని చూస్తు న్నారన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు పైలా ప్రసాదరావు, మండల పార్టీ అధ్యక్షుడు అద్దేపల్లి జగ్గారావు, మండల పార్టీ సెక్రటరీ ఉండురు దేముడు, మాజీ ఎంపీపీ పుప్పాల అప్పల రాజు, అనకాపల్లి జిల్లా మహిళా అధికార ప్రతినిధి పోలుపర్తి సత్యవతి, అనకాపల్లి జిల్లా సాంస్కృతిక విభాగం అధ్యక్షుడు కసిరెడ్డి అప్పలనాయుడు, మాజీ వైస్ ఎంపీపీ కసిరెడ్డి గణపతి, పిఎస్ఎన్.రాజు, రాజు, క్లస్టర్ ఇన్‌ఛార్జిలు బిసెట్టి శ్రీనివాసరావు, రమేష్, యూనిట్ ఇంఛార్జిలు అప్పన రమణ, మజ్జి బాబ్జీ, కళ్యాణ్ చక్రవర్తి, తుంపాల రామకొండ, రంజిత్ వర్మ, కాసుబాబు, సుంకర సింహాచలనాయుడు తదితరులు పాల్గొన్నారు.

మృతుని కుటుంబానికి ప్రభుత్వం అండగా ఉంటుంది

విశాలాంధ్ర - పాయకరావుపేట: పాఠశాలలో స్లాబ్ రాయి పడి మృతి చెందిన తులసి సిద్ధూ ప్రసన్న కుటుంబానికి ప్రభుత్వం అండగా ఉంటుందని జిల్లా కలెక్టర్ పటాన్ శెట్టి రవి సుభాష్ తెలిపారు. మృతి చెందిన విద్యార్థి సిద్దు ప్రసన్న తల్లిదండ్రులను తుని ఏరియా హాస్పిటల్ లో పరామర్శించారు. జరిగిన సంఘటన దురదృష్టకరమని, విచారించవద్దని తెలిపారు. అనంతరం ఆయన సంఘటన జరిగిన పాఠశాలను పరిశీలించారు. విద్యార్థి మృతి సంఘటన వివరాలను ఉపసర్పంచ్ భర్త జగతా శ్రీను జిల్లా కలెక్టర్ వివరించారు. అలాగే సంఘటన వివరాలను డీఈఓ. ఎం.వెంకటలక్ష్మి, ఎంఈఓ కేఎన్ గాంధీ, పాఠశాల హెచ్ఎం ఉమా శంకర కమల్ కిరణ్ లను జిల్లా కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. అలాగే నర్సీపట్నం ఆర్డీఓ జయరాం, ఏఎస్పి అజ రాజ్ సింగ్ రాణా బాధిత కుటుంబాలను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో సాంబశివరావు, ఈవోపీఆర్డీ చంద్రశేఖర్ పాల్గొన్నారు.

నిర్మాణ పనుల్లో పటిష్టమైన నాణ్యత పాటించండి

విశాలాంధ్ర - అరకులోయ: ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధిలో భాగంగా రహదారుల నిర్మాణపు పనుల్లో పటిష్టమైన నాణ్యతలు పాటిం చాలని ఐటీడీఏ పీఓ వి.అభిషేక్ ఆదేశించారు. అరకులోయ మండలంలో పర్యటించి పలు అభివృద్ధి పనులు తనిఖీ చేశారు. ఎంపీ నిధులతో సుంకరమెట్ట గ్రామం నుండి రంపుడువలస గ్రామం వరకు నిర్మిస్తున్న రోడ్డు పనుల నాణ్యతలను పరిశీ లించారు. నాణ్యతలు పాటించడంలో ఎక్కడా రాజీ పడొద్దన్నారు. సీసీడీపీ నిధులతో ఎండపల్లివలస గ్రామంలో నిర్మిస్తున్న రోడ్డు పనులు తనిఖీ చేశారు. మండలంలోని బొందాం పంచాయతీ రేగ గ్రామంలో ఈనెల 10వ తేదీన నిర్వహించనున్న జగనన్న ఆరోగ్య రక్ష వైద్య శిబిరం ఏర్పాట్లను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో గిరిజన సంక్షేమ శాఖ ఈఈ కె.వేణుగోపాల్, ఎంపీడీఓ వేంకటేష్, తహశీల్దార్ వేణుగోపాల్, ట్రైబల్ వెల్ఫేర్ అభిషేక్, బొందాం సర్పంచ్ భాస్కరరావు తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ భారాలు తగ్గించాలి - స్మార్ట్ మీటర్లు నిలిపివేయాలి

సీపీఐ జిల్లా కార్యదర్శి పైడిరాజు

విశాలాంధ్ర - మధురవాడ: ఎన్నికలకు ముందు విద్యుత్ ఛార్జీలు తగ్గిస్తామని, 200 యూనిట్లు వరకు అందరికీ ఉచిత విద్యుత్ ఇస్తామని మాట ఇచ్చిన వైసీపీ నమ్మకద్రోహం చేసిందని సీపీఐ విశాఖ జిల్లా కార్యదర్శి మరుపిళ్ళ పైడిరాజు అన్నారు. మధురవాడ సీపీఐ పార్టీ కార్యాలయం నుండి మధురవాడ మార్కెట్, స్వతంత్రనగర్ రోడ్డులో దుకాణాల వద్ద దీనికి సంబంధించిన కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యుత్ చార్జీల పెంపు, ట్రూ అప్ చార్జీలు, సర్దుబాటు చార్జీలు, విద్యుత్ సుంకం, ఫిక్స్ చార్జీలు, కస్టమర్ చార్జీలు, సర్ చార్జీలు, అదనపు డిపాజిట్లు ఇలా రకరకాల పేర్లతో ప్రజలను కొల్లగొడుతున్నదని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రతి నెల విద్యుత్ చార్జీలు పెంచే విధానాన్ని ప్రవేశపెట్టారని, రైతుల ఉచిత విద్యుత్‌కు ఎసరు పెడుతున్నారని అన్నారు. ఎస్సీ, ఎస్టీ, వృత్తిదా రులకు ఇస్తున్న రాయితీలకు కోత పెడుతున్నారన్నారు. వ్యవసాయ పంపుసెట్లకు మీటర్లు బిగించి రానున్న కాలంలో సబ్సిడీ ఎత్తివేయాలని ఆలోచిస్తున్నదని, రాష్ట్రంలో రెండు కోట్ల విద్యుత్ వినియోగదారులకు ప్రీపెయిడ్ స్మార్ట్ మీటర్లు పెట్టడానికి టెండర్లు పిలిచారని, అదాని తదితర కార్పొరేట్లకు ఈ కాంట్రాక్టును కట్టబెట్టారని తెలిపారు. గతంలో వాడుకున్న కరెంటుకు తదుపరి భారం వేసే విధానాన్ని రద్దు చేయాలని, స్మార్ట్ మీటర్ల బిగింపు నిలిపివేయాలని, వ్యవసాయానికి ఉచిత విద్యుత్తును కొనసాగించాలని, ఎస్సీ, ఎస్టీ, వృత్తిదారులకు ఎక్కడ నివసిస్తున్నా 200 యూనిట్‌ల వరకు ఉచిత విద్యుత్తు రాయితీని అందించాలని, 200 యూనిట్లు లోపు వినియోగించే పేదలందరికీ ఉచిత విద్యుత్ అందిం చాలని, విద్యుత్ సవరణ బిల్లు - 2022ను ఉపసంహ రించుకోవాలని డిమాండ్ చేశారు. ఈ ప్రచారంలో సీపీఐ మధురవాడ ఏరియా కార్యదర్శి వాండ్రాసి సత్యనారాయణ, కొల్లి మేఘా రావు, జి.వేళంగినిరావు, మధురవాడ క్వారీ అధ్యక్షుడు పిళ్ళా అప్పన్న, పాలకవర్గ సభ్యులు పెంటపల్లి కాంతమ్మ, షేక్ కాలిషా, నారాయణరావు తదితరులు పాల్గొన్నారు.

మల్కాపురం: విద్యుత్ భారాలు తగ్గించాలి - స్మార్ట్ మీటర్లు నిలిపివేయాలని కోరుతూ సీపీఐ రాష్ట్ర సమితి పిలుపుమేరకు వామపక్ష పార్టీల ఆధ్వర్యంలో ప్రచార ఆందోళనలు చేయాలని పిలుపులో భాగంగా 63వ వార్డు పరిధిలో క్రాంతి నగర్, చింతల లోవ వద్ద ఇంటింటికి కరపత్రాలు పంపిణీ చేశారు. ఎన్నికలకు ముందు విద్యుత్ చార్జీలు తగ్గిస్తామని, 200 యూనిట్ల వరకు అందరికీ ఉచిత విద్యుత్ ఇస్తామని వైసిపి మాట ఇచ్చి నమ్మకద్రోహం చేసిందన్నారు. ప్రతి నెల విద్యుత్ ఛార్జీలు పెంచే విధానాన్ని ప్రవేశపెట్టడం తగదన్నారు. తక్షణమే విద్యుత్ భారాలు తగ్గించాలని, స్మార్ట్ మీటర్లు ఆపాలని, ప్రమాదకరమైన విద్యుత్ సంస్కరణలు ఆపాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సీపీఐ పశ్చిమ నియోజకవర్గం కార్యదర్శి, సహాయ కార్యదర్శి కాండ్రేగుల సత్యాంజనేయ, గుడాల రాంబాబు, నాయకులు గండి అప్పారావు, ఎన్‌వి త్రినాథ్, కనకరాజు, డి.గోపాల్‌రావు పాల్గొన్నారు.

విశాఖ: ఎన్నికల ముందు విద్యుత్ ఛార్జీలు పెంచనని ప్రజలకు హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చిన వైసీపీ ప్రభుత్వం కేంద్రంలో నరేంద్ర మోడీ అనుసరిస్తున్న విధానాలకు తలొగ్గి విద్యుత్ సంస్కరణల పేరుతో ప్రతి నెలా విద్యుత్ ఛార్జీలు పెంచుతూ ట్రు అప్ సర్దుబాటు ఛార్జీల పేరుతో ప్రజలపై వేల కోట్ల రూపాయల ఆర్థిక భారాలు వేస్తున్నదని సీపీఐ తూర్పు నియోజకవర్గ కార్యదర్శి షేక్ రెహమాన్ విమర్శించారు. సోమవారం బి.టి.ఆర్.నగర్, గణబాబునగర్‌లో కరపత్రాలు పంపిణీ చేశారు. ఇప్పటికే పెరిగిన చెత్త పన్ను, ఆస్తి మూలధన విలువ పన్ను, నీటి పన్ను, నిత్యవసర వస్తువుల ధరలు పెరగడం వల్ల ప్రజలు ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా సమితి సభ్యురాలు ఏ.దేవుడమ్మ, ఆరిలోవ ఏరియా కార్యదర్శి కె.లక్ష్మణరావు, ఆటో యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి సిహెచ్.కాసుబాబు, ప్రజానాట్యమండలి అధ్యక్షులు వి.చిరంజీవి, ఏఐవైఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి కె.సందీప్ కుమార్, హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.

సీఎం పర్యటన ఏర్పాట్లు పరిశీలన

విశాలాంధ్ర బ్యూరో - విశాఖపట్నం: రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి అక్టోబర్ 16వ తేదీన నగరంలో ఇన్ఫోసిస్ ఐటీ కంపెనీ ప్రారంభోత్సవానికి విచ్చేయుచున్న సందర్భంగా ఆయా ఏర్పాట్లను పూర్తి చేయాలని జీవీఎంసీ కమిషనర్ సి.ఎం.సాయికాంత్ వర్మ అధికారులను ఆదేశించారు. సోమవారం ఆయన ఋషికొండ ఐటి సెజ్ ప్రాంతాలలో జీవీఎంసీ అధికారులు, ఇన్ఫోసిస్ ప్రతినిధులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి పర్యటన సందర్భంగా ఇన్ఫోసిస్ కార్యాలయంతో పాటు ఆయా పరిసర ప్రాంతాలను పరిశీలించి అధికారులకు తగు సూచనలు చేశారు. ఇన్ఫోసిస్ కార్యాలయంలో ముఖ్యమంత్రి ప్రారంభం చేసే ప్రాంగణం, స్టేజితో పాటు, హెలి ప్యాడ్ తదితర ప్రాంతాలను పరిశీలించి ఇన్ఫోసిస్ ప్రతినిధులకు తగు సూచనలు చేశారు. ఈ పర్యటనలో అదనపు కమిషనర్ డాక్టర్ వై.శ్రీనివాస రావు, ప్రధాన ఇంజనీర్ రవి కృష్ణ రాజు, పట్టణ ప్రణాళిక అధికారి సునీత, ప్రధాన వైద్యాధికారి డాక్టర్ నరేష్ కుమార్, జోనల్ కమిషనర్ కె.కనక మహాలక్ష్మి, పర్యవేక్షక ఇంజనీర్ శాంసన్ రాజు, ఎ.ఎం.ఓ.హెచ్. డాక్టర్ ఎన్.కిషోర్, కార్యనిర్వాహక ఇంజనీర్ శాంతి రాజు, డీఈ వంశీ తదితరులు పాల్గొన్నారు.

పాఠశాలలో విద్యార్థులతో వెట్టిచాకిరీ

విశాలాంధ్ర - ముంచింగిపుట్టు: గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాల బాలురు-2లో పాఠశాల వార్డెన్, వర్కర్లు విద్యా బుద్ధులు నేర్చుకోవాల్సిన విద్యార్థుల చేత వెట్టి చాకిరి చేయిస్తున్న వైనం బయటపడింది. ఆదివారం హాస్టల్ నిర్వాహకులు చేయాల్సిన పనులు విద్యార్థులే కోళ్ల దుకాణం నుంచి కోళ్లను చేతపట్టుకుని హాస్టల్‌కు తీసుకువెళ్తున్న దృశ్యాలు మీడియా ప్రతినిధులకు చిక్కాయి. పనులు చేయిస్తున్న ఆధారాలు లభించడంతో ఈ విషయంపై పలువురు పాత్రికేయులు పాఠశాల ఉపాధ్యాయులను సంప్ర దించగా సదరు ఉపాధ్యాయులు పొంతన లేని సమాధానం చెప్పారు. హాస్టల్లో సరిపడా వర్కర్లు లేకపోవడంతోనే విద్యార్థుల చేత చేయించాల్సి వచ్చిందని ఉపాధ్యాయులు బదులిచ్చారు. గతంలో ఇదే తరహాలో ఘటనలు

అనేక మండల కేంద్రంలో గల గిరిజన సంక్షేమ ఆశ్రమంలో గతంలో ఆగస్టు 15, గణతంత్ర దినోత్సవ వంటి వేడుకలు నిర్వహించే కార్యక్రమాలలో సైతం విద్యార్థులచే టెంటు సామాగ్రి, కుర్చీలు భుజాలపైకి మోయిస్తున్నారు.

విద్యాబుద్ధులు నేర్చుకోవాల్సిన విద్యార్థిని, విద్యార్థులకు ఆశ్రమాల యాజమాన్యం వెట్టి చాకిరి పనులు చేయించడంపై పలువురు మండిపడుతున్నారు. ఇప్పటికైనా విద్యాశాఖ అధికారులు, జిల్లా కలెక్టర్‌లు స్పందించి ఆశ్రమాల్లో పని చేయిస్తున్న నిర్వాహకులపై చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.

వైసీపీ, బీజేపీలది కపట నాటకం

విశాలాంధ్ర - విశాఖ: విశాఖ స్టీల్ ప్లాంట్‌కు సొంత ఐరన్ ఓర్ గనులు కేటాయించాలని గత మూడు సంవత్సరాలుగా ఉద్యమం జరుగుతున్నా కేంద్రంలోని మోడీ ప్రభుత్వానికి చీమ కుట్టినట్టు కూడా లేదని ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి పడాల రమణ విమర్శించారు. విశాఖ స్టీల్‌ప్లాంట్ ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా జీవీఎంసీ గాంధీ విగ్రహం వద్ద 921 రోజు ఏఐటీయూసీ ఆధ్వర్యంలో నిరసన దీక్ష నిర్వహించారు. లాభనష్టాలతో సంబంధం లేకుండా ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటు వ్యక్తులకు కట్టబెడుతు న్నారని ఆవేదన వ్యక్తం చేశారు. బ్యాంకు, ఇన్సూరెన్స్, రైల్వే, ఎయిర్ పోర్ట్, విద్యుత్తు, బొగ్గు గనులు, పోర్టులు, స్టీల్ వంటి ప్రభుత్వ రంగ సంస్థలను బీజేపీ భక్తులైన బడా పారిశ్రామికవేత్తలు అంబానీ, ఆదాని, వేదాంత తదితరులకు కారుచవకగా కట్ట బెడుతు న్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రానున్న ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని స్టీల్ ప్లాంట్ ప్రైవేటీ కరణ జరగదని బీజేపీ, వైసీపీలు ఇప్పుడు ప్రక టనలు చేస్తున్నారని విమర్శించారు. కేంద్ర ప్రభుత్వం స్టీల్‌ప్లాంట్ ప్రైవేటీకరణ నిర్ణయాన్ని వెనక్కి తీసుకునేంత వరకు ఈ పోరాటం ఆగదని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా నాయకులు ఎం.మన్మధరావు, కోట సత్తిబాబు, కాసా రపు సత్య నారాయణ, లింగాల వెంకటేశు, వైయస్ మూర్తి, కే.ఈశ్వరరావు, గుణ, శంకర్, కిలారి శివ, బంగారు దుర్గారావు, బంగారి సింహాచలం, రంజిత్ తదితరులు పాల్గొన్నారు.

ఓట్ల కోసం ప్రజాధనాన్ని ఖూనీ చేస్తున్న ప్రభుత్వాలు

విశాలాంధ్ర - గొలుగొండ: కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రాజకీయ అహంకారంతో పథకాల పేరుతో అకౌంట్లో డబ్బులు వేసి ఓట్లు కోసం ఎరవేసి ప్రజాధనాన్ని ఖూనీ చేస్తూ గ్యాస్, పెట్రోల్ ధరలు, విద్యుత్ చార్జీలు, బస్ చార్జీలు అధిక ధరలతో సామాన్య ప్రజలపై పెను భారం మోపుతున్నారని సీపీఐ అనకాపల్లి జిల్లా సహాయ కార్యదర్శి మాకిరెడ్డి రామునాయుడు ధ్వజమెత్తారు. సోమవారం గొలుగొండ మండల కేంద్రంలో సాయిబాబా ఆలయం వద్ద సీపీఐ ముఖ్య కార్యకర్తల సమావేశం ఎల్‌వీ రమణ అధ్యక్షతన నిర్వహించారు. గ్రామాల్లో అభివృద్ధి పనులు నోచుకోలేని పరిస్థితి ఎదురైందని ఎన్నికైన సర్పంచ్‌లకు, వార్డు మెంబర్లకు కన్నీరు పెట్టిస్తున్నారని విమర్శించారు. ప్రజా వ్యతిరేక విధానాలపై వామపక్ష పార్టీల పిలుపుమేరకు ధర్నాలు ఉద్యమాలు దశలవారీగా చేపట్టాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో సీపీఐ మండల కార్యవర్గ సమితి సభ్యులు మేకా భాస్కరరావు, మేకా సత్యనారాయణ, లోకరపు అప్పలనాయుడు, జి.రాధాకృష్ణ, కిల్లాడ అప్పల నాయుడు, కూడా దొర, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

"చేగువేరా"కు ఘన నివాళి

విశాలాంధ్ర - పరవాడ: ప్రపంచ విప్లవ కారుడు చేగువేరా వర్ధంతి కార్యక్రమాన్ని పరవాడ మండలం వాడ చీపురువల్లిలో సోమవారం సీఐటీయూ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు గనిశెట్టి సత్యనారాయణ, ఐద్వా జిల్లా అధ్యక్షురాలు పి.మాణిక్యం పూలమాల వేసి ఘనంగా నివాళు లర్పించారు. అనంతరం గనిశెట్టి మాట్లాడుతూ విప్లవం అంటే ఏమిటో, చైతన్యం అంటే ఎలా ఉంటుందో ఆచరణలో చూపించిన మహోన్నత వ్యక్తి చేగువేరా అన్నారు. నేటి యువత చేగువేరాను ఆదర్శంగా తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సీఐటీయు నాయకులు కె.ఆదిలక్ష్మి, రత్నం, నూకరత్నం, కె.లక్ష్మి, జి.లక్ష్మి, జి.సత్యవతి, నాగమణి తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్ర స్థాయి హ్యాండ్ బాల్ పోటీలకు కోసిరెడ్డి తేజష్

విశాలాంధ్ర - కశింకోట: రాష్ట్ర స్థాయి హ్యాండ్ బాల్ పోటీలకు మండలంలోని తాళ్లపాలెం గ్రామానికి చెందిన కోసిరెడ్డి తేజష్ ఎంపికైనట్లు తల్లిదండ్రులు కోసిరెడ్డి తాతీయులు, శ్యామల దేవీ తెలిపారు. ఈ సందర్భంగా తల్లిదండ్రులు మాట్లాడుతూ ఈ నెల 7న విశాఖ ఇందిరా ప్రియదర్శిని స్టేడియంలో జిల్లా స్థాయి పోటీలలో కోసిరెడ్డి తేజష్ ప్రతిభ కనబర్చి రాష్ట్ర స్థాయి జట్టులో స్థానం సంపా దించడం జరిగిందన్నారు. ఆనందపురం మండ లంలోని గుడిలోవ విజ్ఞాన్ విహార్ విద్యాల యంలో 10వ తరగతి చదువుతున్నాడని తెలి పారు. తేజష్‌ను గ్రామస్తులు, స్నేహితులు అభినందించారు.

చంద్రబాబు చేసిన అభివృద్ధే శ్రీరామరక్ష

విశాలాంధ్ర - భీమిలి: 14 ఏళ్ళ ముఖ్యమంత్రిగా చేసిన అభివృద్ధే చంద్రబాబు నాయుడుకు అండగా ఉంటుందని టీడీపీ రాష్ట్ర కార్యదర్శి, పెందుర్తి నియోజకవర్గం పరిశీలకులు గంటా నూకరాజు అన్నారు. చంద్రబాబు నాయుడు క్లీన్ స్వీప్‌గా బయటకు రావాలని భీమిలిలో ఉన్న వెంకటేశ్వర స్వామి ఆలయంలో పార్టీ నాయకులతో కలసి ఆలయ పూజారులు పురాణం శేషాచార్యులు, మనోజ్ కుమార్, పవన్ విష్ణు సమక్షంలో ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు చురకల రమణ, మారోజు సంజీవకుమార్, కనకల అప్పలనాయుడు, సంకురుభుక్త జోగారావు, రాజగిరి రమణ, అప్పికొండ నూకరాజు, జలగడుగుల మురళి, పిల్లా తాతారావు, గండిబోయిన పోలిరాజు, వియ్యపు పోతురాజు, కె.ఎస్.ఆర్.కృష్ణారావు మాస్టర్, వాడమొదలు రాంబాబు, శంకర్, మహేష్, గురుమూర్తి తదితరులు పాల్గొన్నారు.

పట్టాదారు పాస్ పుస్తకాలు పంపిణీ

విశాలాంధ్ర - యస్.రాయవరం: మండల కేంద్రం యస్.రాయవరం గ్రామంలో రీ సర్వే చేసి పట్టాదారు పాస్ పుస్తకాలు పంపిణీ చేశారు. సోమవారం స్థానిక పంచాయతీ కార్యాలయం వద్ద ఏర్పాటు చేసిన గ్రామ సభలో కొత్తగా మంజూరైన పాస్ పుస్తకాలను వైస్ ఎంపీపీ బొలిశెట్టి గోవిందరావు చేతుల మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ భూపతి అప్పారావు, ఎంపీటీసీ బైపా శ్రీనివాసరావు, రీ సర్వే డిప్యూటీ తహశీల్దార్ నారాయణరావు, మాజీ సర్పంచ్ లక్కోజు ఆదిమూర్తి, వైసీపీ నాయకులు కొణతాల శ్రీనివాసరావు, కర్రి పెదబ్బాయి, వీఆర్ఓ గోపి తదితరులు పాల్గొన్నారు.

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వినియోగదారుల వివాదాల పరిష్కార కమిషన్
శ్రీ సాయి టవర్స్, అశోక్‌నగర్, విజయవాడ-7
ఎఫ్.ఎ.నెం.298/2023

బిట్వీన్ :
టాటా ఎఐజి జనరల్ ఇన్సురెన్స్ కంపెనీ లిమిటెడ్ తరుపున మేనేజర్, హైదరాబాద్ మరియు ఇతరులు - అప్పిలెంట్సు
మరియు
శ్రీమతి గణరాజు నాగమణి దేవి - రెస్పాండెంటు

ప్రతివాదికి నోటీసు

గణరాజు నాగమణి దేవి, భర్త గణరాజు జగన్నాథ వర్మ, ఇంటి నెం. 414-డి2, వసంత విహార్ అపార్టుమెంట్సు, గాయత్రి ఉమెన్స్ ఇంజనీరింగ్ కాలేజీ దగ్గర, కొమ్మాది జంక్షన్, మధురవాడ, విశాఖపట్టణం.

పైన వుదహరించిన అప్పిలెంట్సు, విశాఖపట్టణం, జిల్లా వినియోగదారుల **కమిషన్-11, సి.సి.నెం.224/2018లో డి. 10-4-2023న** వెలువరించిన తీర్పుపై, రాష్ట్ర వినియోగదారుల వివాదాల పరిష్కార కమిషన్ నందు **ఎఫ్.ఎ.నెం.298/2023** ద్వారా అప్పీలు దాఖలు చేసియున్నారు. సదరు అప్పీలు నోటీసు మీకు పంపినప్పటికి మీరు అందుకోనందున, పేపరు పబ్లికేషన్ ద్వారా నోటీసు జారీ చేయవలసినదిగా సదరు రాష్ట్ర కమిషన్ వారు ఉత్తర్వులు జారీ చేసియున్నారు. కావున మీరు **డి. 25-10-2023వ తేదీన ఉదయం 10-30ని॥లకు** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కమిషన్, విజయవాడ నందు మీరు స్వయంగాగాని, లాయర్ ద్వారాగాని హాజరై మీ ఆక్షేపణలు తెలుపుకోగలరు, లేనిచో మీ పరోక్షమున విచారణ జరుగును.

డి.రవికిరణ్, న్యాయవాది,
సూర్య అపార్టుమెంట్స్, మొగల్రాజపురం,
విజయవాడ-10. సెల్ : 9440157690

విశాలాంధ్ర
→ విశాఖపట్నం
→ అనకాపల్లి
→ అల్లూరి సీతారామరాజు

కైలాసగిరి కొండ తవ్వకాలను, మైనింగ్‌ను అరికట్టండి

విశాలాంధ్ర బ్యూరో - విశాఖపట్నం: విశాఖ రూరల్ పరిధిలో చినగదిలి మండలంలోని గ్రామ సర్వే నెంబర్ 150లో నిబంధనలకు విరుద్ధంగా కైలాసగిరి కొండను తవ్వేసి వ్యాపారాల కోసం చేపడుతున్న నిర్మాణాలపై తగిన చర్యలు తీసుకోవాలని జనసేన కార్పొరేటర్ పీతల మూర్తి యాదవ్ జిల్లా కలెక్టర్ మల్లికార్జున్‌ను కోరారు. సోమవారం ఆయన జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలోని స్పందనలో వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడుతూ విశాఖ తీర ప్రాంతాన్ని అభివృద్ధి చేస్తామని రుషికొండలో పెద్ద ఎత్తున విధ్వంసం చేస్తూ, కొండలను ధ్వంసం చేసి మైనింగ్‌ను అక్రమంగా తరలిస్తున్నారన్నారు. ఏయూలోని చెట్లను కొట్టేసి పర్యావరణానికి విఘాతం కలిగించి, పట్టించుకోని ప్రభుత్వంలోని ఉన్నత అధికారులపై జనసేన ఎప్పటికప్పుడు పోరాడుతుందని స్పష్టం చేశారు. తెన్నేటి పార్క్ ఎదురుగా ఉన్న కైలాసగిరి కొండను పెద్ద ఎత్తున అక్రమంగా తవ్వేస్తున్నారని, 2019లోని సీ ఆర్ జెడ్ నోటిఫికేషన్ వర్తించదా అని జిల్లా కలెక్టర్ని నిలదీయడం జరిగిందన్నారు. కలెక్టర్‌ను కలిసిన వారిలో జన సైనికులు ఎర్రంశెట్టి సురేష్ బాబు, వీర మహిళా రూప కూడా ఉన్నారు.

జగనన్న సురక్షతో అందరికి ఆరోగ్యం

విశాలాంధ్ర - ఎటపాక : జగనన్న సురక్షతో అందరికి ఆరోగ్యం చేకూరుతుందని గన్నవరం ఉప సర్పంచ్ కందుకూరి స్వర్ణ పేర్కొన్నారు. ఎటపాక మండలం గన్నవరం సచివాలయం పరిధిలోని ప్రాథమిక పాఠశాలలో సర్పంచ్ గడ్డం భద్రమ్మ అధ్యక్షత వహించిన జగనన్న సురక్ష వైద్య శిబిరాన్ని లక్ష్మీపురం పీహెచ్ వైద్యులు డా . గౌతమి పర్యవేక్షణలో గన్నవరం సర్పంచ్, ఉప సర్పంచ్ కందుకూరి స్వర్ణ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఉప సర్పంచ్ మాట్లాడుతూ జగనన్న సురక్ష కార్యక్రమన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. సుమారు 500 మందికి వైద్య పరీక్షలు, 180 మందికి కంటి పరీక్షలు, 40 మందికి కళ్ల జోళ్ళు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సచివాలయం కార్యదర్శి శిరీష, ఎంపీటీసీ కంటే రాజు, క్రిష్ణ వరం సర్పంచ్ కృష్ణ, డా. ప్రశాంతి, గౌరీదేవి పేట డాక్టర్ దేవినాగ్, నెల్లిపాక డాక్టర్ ప్రత్యష్, డాక్టర్ విష్ణుప్రియ, వైద్య సిబ్బంది ఆదిలక్ష్మి, జయ, సచివాలయ సిబ్బంది జయ, అశోక్, ఆశ వర్కర్లు, అంగన్వాడీ సిబ్బంది కళావతి, కారం ఆదిలక్ష్మి, విజయ కుమారి, కృష్ణ వేణి, కాసులమ్మ, వలంటీర్లు పాల్గొన్నారు.

రాంబిల్లి: ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ప్రజలకు అనేక పథకాలను అందిస్తున్న వైయస్ జగన్మోహన్ రెడ్డి మరింత అత్యున్నతంగా ఆలోచించి రాష్ట్రంలోని ప్రజల సంరక్షణ కోసం ఆరోగ్య సురక్ష కార్యక్రమానికి శ్రీకారం చుట్టారని యువి రమణమూర్తి రాజు అన్నారు. సోమవారం రాంబిల్లి మండలం మామిడివాడ సచివాలయ పరిధిలో జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం వైద్య పరీక్షలు, చికిత్స పూర్తిగా ఉచితమని తెలిపారు. మాజీ డిసిసిబి ఛైర్మన్ సుకుమార్ వర్మ మాట్లాడుతూ ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో భాగంగా అందరికీ మొదట ఇంటింటికి వెళ్లి వైద్య సిబ్బంది ప్రతి ఒక్కరికి వైద్య పరీక్షలు నిర్వహిస్తారని, ఇబ్బందికర వ్యాధులు ఉంటే వాటిని సంబంధిత వైద్యులకు రిఫర్ చేస్తారన్నారు. ప్రజలు ఇలాంటి మంచి కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకొని ఆరోగ్యవంతులుగా ఉండాలని కోరారు. అనంతరం ఆరోగ్య సురక్ష కిట్‌లను వైద్య పరీక్షలు చేసుకున్న వారికి అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో వి.భాగ్యవతి, ఎంపిడిఓ కె.ఎస్.కొండలరావు, వైద్యాధికారిణి జి.అమృత సాయి, గ్రామ ప్రజా ప్రతినిధులు, వైద్య సిబ్బంది, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు, ప్రజలు పాల్గొన్నారు.

యస్.రాయవరం: మండలంలో జె. వి. పాలెం సచివాలయం పరిధిలో ఆరోగ్య శిబిరం ఏర్పాటు చేయడంతో వేమగిరి, గ్రామాలకు చెందిన ప్రజలకు వైద్య పరీక్షలు నిర్వహించారు. కొందరికి మందులు పంపిణీ చేశారు. ఈకార్యక్రమంలో ఎంపిడిఓ రామచంద్రమూర్తి, తహసీల్దార్ విజయకుమార్, వైద్యాధికారి శక్తి ప్రియ, తదితరులు పాల్గొన్నారు.

2024లో రాష్ట్రంలో టీడీపీ, జనసేన ప్రభుత్వం

మాజీ ఎమ్మెల్యే పంచకర్ల రమేష్ బాబు

విశాలాంధ్ర - పెందుర్తి: 2024 ఎన్నికల్లో ఏపీలో టీడీపీ, జనసేన ప్రభుత్వం ఏర్పాటు కావడం ఖాయమని జనసేన పార్టీ నాయకుడు, మాజీ ఎమ్మెల్యే పంచకర్ల రమేష్ బాబు చెప్పారు. మండలంలోని మందపాక పంచాయతీ, బొడ్డు నాయుడుపాలెం గ్రామంలో పార్టీ నాయకులతో కలిసి ఆయన పర్యటించారు. ప్రజలను కలిసి అభివాదం చేశారు. ఈ సందర్భంగా రమేష్ బాబు మాట్లాడుతూ జనసేన, తెలుగుదేశం పార్టీ పొత్తుతో రాష్ట్రంలో 2024లో జరిగే అసెంబ్లీ ఎన్నికల్లో విజయ విజయకేతనం ఎగరవేయడం ఖాయమన్నారు. అలాగే పెందుర్తి నియోజకవర్గంలో జనసేన టిడిపి పొత్తుతో అభ్యర్థి ఎవరైనా గెలుపు కోసం ప్రతి నాయకుడు కార్యకర్త కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్య క్రమంలో జనసేన పార్టీ నాయకులు అయిత సింహాచలం నాయుడు, గోరపల్లి సత్యారావు, కర్రి శివ, జనసేన, తెలుగు దేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

పాఠశాల అభివృద్ధికి తల్లిదండ్రులు సహకరించాలి

విశాలాంధ్ర - కొయ్యూరు : పాఠశాలల అభివృద్ధికి విద్యార్థుల తల్లిదండ్రుల సహకారం ఎంతో అవసరమని గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ మోహన్ తెలిపారు. సోమవారం గురుకుల పాఠశాలలో తొమ్మిది పది తరగతుల విద్యార్థుల తల్లిదండ్రులతో ప్రత్యేక సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ ఏడాది తొమ్మిదవ తరగతి సీబీఎస్ఈ సిలబస్‌తో ప్రారంభించడం జరిగిందన్నారు. పాడేరు డివిజన్ సిబిఎస్ఈ సిలబస్‌కు నోడల్‌గా ఎంపికైందని పేర్కొన్నారు. పాఠశాల అభివృద్ధికి చేపట్టిన పనులను విద్యార్థుల తల్లిదండ్రులకు వివరించారు. తరగతులు నిర్వహణ విద్యాబోధన పాఠశాల అభివృద్ధి తదితర విషయాలపై తల్లిదండ్రుల అనుమానాలను నివృత్తి చేశారు. పాఠశాలను అభివృద్ధి పదంలో తీసుకెళ్లేందుకు తల్లిదండ్రులంతా సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు పేరెంట్స్ కమిటీ చైర్మన్ వైస్ చైర్మన్‌లతో పాటు తొమ్మిది పది విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

టీడీపీ తీర్థం పుచ్చుకున్న కిన్నంగూడ గ్రామస్తులు

విశాలాంధ్ర - అరకులోయ: అరకులోయ మండల పరిధిలో గల సుంకరమెట్ట పంచాయతీ కిన్నంగూడ గ్రామం తెలుగుదేశం పార్టీ అరకు నియోజకవర్గ ఇంచార్జి మాజీ మంత్రి కిడారి శ్రావణ్ కుమార్ ఆధ్వర్యంలో చంద్రబాబు అక్రమ అరెస్టుకు నిరసనగా ఇంటింటికీ బాబుతో నేను కార్యక్రమంలో వైసీపీ ప్రభుత్వ అరాచకాలు అభివృద్ధి కుంటుపడిందని వైసీపీ పార్టీ నుండి పొత్తి, ప్రదీప్, దిలీప్, నాయుడమ్మతో సహా సుమారుగా 300 మంది గ్రామస్థులు తెలుగుదేశం పార్టీ కండువా కప్పి టిడిపి పార్టీలో ఆహ్వానించారు. అనంతరం మాజీ మంత్రి కిడారి శ్రావణ్ కుమార్ మాట్లాడుతూ రాష్ట్రంలో వైసీపీ ప్రభుత్వం చేస్తున్న అరాచకాలను చూసి తట్టుకోలేక అనేకమంది వైసీపీ పార్టీని వీడి తెలుగుదేశం పార్టీకి చేరడానికి సిద్ధంగా ఉన్నారని గ్రామలో వైసీపీ ప్రభుత్వం వల్ల అభివృద్ధి కుంటుపడిందని రాబోయే ఎన్నికలో తెలుగుదేశం పార్టీ గెలుపుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని రాబోయేది తెలుగుదేశం పార్టీనే చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి ఖాయమని మాజీ మంత్రి కిడారి శ్రావణ్ కుమార్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అరకులోయ మండల అధ్యక్షుడు బాబురావు, మాజీ వైస్ ఎంపీపీ పొద్దు అమ్మన్న, క్లస్టర్ ఇంచార్జీలు సాయిరాం, రమేష్, యూనిట్ ఇంచార్జీలు ద్రౌపతి, కళావతి, అప్పలరాజు, మహిళలు సౌజన్య రాధిక తదితరులు పాల్గొన్నారు.

అలుపెరగని పోరాట యోధురాలు కమలమ్మ

విశాలాంధ్ర - ఎటపాక: సిపిఐ అలుపెరగని పోరాట యోధురాలు సోయం కమలమ్మని సిపిఐ నాయకులు పేర్కొన్నారు. ఎటపాక మండలం భూపతిరావుపేట గ్రామస్థురాలు ఎన్నో కమ్యూనిస్టు ఉద్యమాలలో పాల్గొని ఎత్తిన జెండా దించకుండా అలుపెరుగని పోరాటం చేసిన

యోధురాలు కామ్రేడ్ సోయం కమలమ్మ అనారోగ్యంతో చనిపోయారు. వారికి స్మారక స్థూపం నిర్మించి ఘనంగా నివాళులు అర్పించినారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి కందుకూరి స్వర్ణ, ఎంపిటిసి కంటే రాజు, డివిజన్ సహాయ కార్యదర్శి వాసం రాము, మాజీ ఎంపిటిసి ముతయ్య, సోయం కామేష్, రంగమ్మ, తదితరులు పాల్గొన్నారు.

ఫోన్ కొట్టు - గిఫ్ట్ పట్టు



విశాలాంధ్ర - కొయ్యూరు: జిల్లావ్యాప్తంగా గంజాయి నివారణ చర్యల్లో భాగంగా ప్రత్యేకంగా జిల్లా ఎస్పీ గంజాయి నివారణ విభాగాన్ని ఏర్పాటు చేసినట్లు కొయ్యూరు సీఐ స్వామి నాయుడు తెలిపారు. గంజాయి సాగు రవాణా క్రయ విక్ర యాలు చట్ట వ్యతిరేకమని అటువంటి చర్యలకు ఎవరు పాల్పడిన వారిని పోలీసు శాఖ విడిచిపెట్టబోదని హెచ్చ రించారు. గంజాయి సాగు అక్రమ రవాణా సమాచారానికై ప్రత్యేక విభాగాన్ని ఏర్పాటు చేయడంతో పాటు 9381 123100 వాట్సాప్ నెంబర్ ను కూడా ఏర్పాటు చేశారు. అక్రమార్జన ఆశతో ఎవరు గంజాయి పండించిన అమ్మినా కొన్న అక్రమంగా రవాణా చేసిన వారి వివరాలను పై నెంబర్ కు తెలియజేయాలని ఆయన కోరారు. సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచడంతోపాటు తగిన పారితోషకం కూడా ఇవ్వబడునని సీఐ స్వామినాయుడు తెలిపారు.

మమత నర్సింగ్ కాలేజ్ యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలి

విశాలాంధ్ర బ్యూరో - పాడేరు: మమత నర్సింగ్ కాలేజ్ యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలని రాష్ట్ర గిరిజన సమాఖ్య అల్లూరి సీతారామరాజు జిల్లా కార్యదర్శి కూడ రాధాకృష్ణ, గిరిజన విద్యార్థి సంఘం జిల్లా నాయకులు బూడిదే మాధవరావు, నాగేశ్వరరావు డిమాండ్ చేశారు. ఈ మేరకు విద్యార్థులతో కలిసి సోమవారం ఐటీడీఏ కార్యాలయం వద్ద ఆందోళన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 2018 -19 విద్యా సంవత్సరంలో పాడేరు ఐటీఐఏ ద్వారా బిఎస్సి నర్సింగ్ కౌన్సిలింగ్ నిర్వహించి గిరిజన విద్యార్థులకు అన్ని ఉచితమే అని ఆ కళాశాల యాజమాన్యం మోసం చేసిందని ఆరో పించారు. మమత నర్సింగ్ యాజమాన్యం తమ ఒరిజినల్ సర్టిఫికెట్లు తీసుకోవడం జరిగిందని, విద్యార్థులకు విశాఖపట్నంలో నర్సింగ్ మా కాలేజీ ఉందని చెప్పి ఒరిజినల్ సర్టిఫికెట్లు తీసుకొని కొద్దిరోజుల తర్వాత విజయవాడ, తర్వాత తెనాలి గుంటూరు, హైదరా బాద్ కాలేజీకు ఫీజులు కట్టాలని అంటూ విద్యా ర్థులకు గందరగోళం గురిచేసారని ఆరో పించారు. ముందుగా అందరికీ కన్వీనర్ కోటాని జాయినింగ్ చేసుకుని ఇప్పుడు అందరు తప్పదు ఫీజులు కట్టాల్సిందేనని, యాజమాన్యం తేల్చి చెప్పిన పరిస్థితి ప్రశ్నించిన విద్యార్థులపై మానసికంగా ఇబ్బందులకు గురి చేస్తూ కొంతమంది విద్యార్థులకు పరీక్షలు కూడా రాయనివ్వకుండా చేయడం జరిగిందన్నారు. గత సారి పాడేరు ఐటీడీఏ పీఓ, జిల్లా కలెక్టర్‌కి ఫిర్యాదు చేయడంతో తమ తప్పులను కప్పిపుచ్చుకోవడం కోసం కొంతమంది విద్యార్థుల మీద అబండాలు మోపుతున్నారన్నారు. గిరిజన విద్యార్థులకు మాయమాటలు చెప్పి అడ్మిషన్లు చేసుకుని విద్యార్థులకు మానసికంగా ఇబ్బంది పెడుతున్న మమత కాలేజ్ యాజమాన్యంపై తక్షణమే చర్యలు తీసుకోవాలని లేనిపక్షంలో పెద్ద ఎత్తున పోరాటం చేస్తామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థినులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

పత్రికా స్వేచ్ఛను కాపాడాలి

విశాలాంధ్ర బ్యూరో - అనకాపల్లి: పత్రికా స్వేచ్ఛను కాపాడాలంటూ, జర్నలిస్టులపై దాడులను అరికట్టాలంటూ ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ సోమవారం అనకాపల్లి నెహ్రూ చౌక్‌లో ధర్నా కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా యూనియన్ జిల్లా అధ్యక్షుడు బి.వెంకటేష్ మాట్లాడుతూ రోజు రోజుకు జర్నలిస్టులపై దాడులు పెరుగుతున్నాయని కేంద్ర, ప్రభుత్వాలు చోద్యం చూస్తున్నాయి తప్ప అరికట్టే చర్యలు చేపట్టలేదని అన్నారు. యూనియన్ జిల్లా నాయకులు కాంతారావు మాట్లాడుతూ ఢిల్లీలో న్యూస్ క్లిక్ మీడియాపై దాడులు, అక్రమ కేసులు బనాయించడం ముమ్మాటికీ పత్రికా స్వేచ్ఛను హరించడమేనని అన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు జర్నలిస్టుల రక్షణ కోసం పటిష్టమైన చట్టాలు చేయాలని కోరారు. అనంతరం ఆర్డీవో కార్యాలయంలో వినతిపత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో అనకాపల్లి ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు బయ్యా కొండలరావు, కార్యదర్శి పి.రామకృష్ణ, యూనియన్ ప్రతినిధులు పి.అజయ్, బాషా, రాజా, రమేష్, పి.నాగ, కె. మోహన్ బాబు, పి.రామారావు, కె.గణేష్, పి.సత్యనారాయణ, నటరాజ్, గంగాధర్, బొద్దేడ శ్రీను, నాయుడు, కుమార్, మణి కుమార్, ఎన్. వెంకటరమణ, రవ్వా శ్రీను, దేవుడు బాబు, స్వామి, బి. అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

రవాణా శాఖ కార్యాలయ నిర్మాణానికి స్థల పరిశీలన

విశాలాంధ్ర - హుకుంపేట: మండల కేంద్రంలో జిల్లా రవాణ శాఖ కార్యాలయం నిర్మించేందుకు జేసీ శివశ్రీనువాస్ సోమవారం స్థల పరిశీలన చేశారు. ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ ప్రస్తుతం ఉన్న తహశీల్దార్ కార్యలయం ప్రాంగణం వద్ద తహశీల్దార్ కార్యాలయం, వెలుగు కార్యాలయం నిర్మించేందుకు స్థల పరిశీలన చేస్తున్నట్లు ఆయన తెలిపారు. రవాణశాఖ కార్యలయ నిర్మాణానికి 92 సెంట్లు, వెలుగు ఏఫ్‌పీఓ కార్యాలయం నిర్మాణానికి 20 సెంట్లు స్థలం కేటాయించినట్లు తెలిపారు. కొద్దిరోజుల్లోనే నిర్మాణ పనులు ప్రారంభం కానున్నట్లు తెలిపారు. అనంతరం నూతనంగా నిర్మిస్తున్న తహశీల్దార్ కార్యాలయం పనులు నిధులు సరిపోక ఆగిపోయి ఉండడంతో ఐటిడిఏ ప్రాజెక్ట్ అధికారి వారు నిధుల నుండి ఐదు లక్షలు, ఎంపీపీ నిధుల నుండి పది లక్షలు, కలెక్టర్ నిధుల నుండి 10 లక్షలు మొత్తం 25 లక్షలతో పనులను ప్రారంభించడం జరిగిందని ఆయన తెలిపారు. కార్యక్రమంలో జిల్లా రవాణశాఖ అధికారి లీలప్రసాద్, తహశీల్దార్ రాజ్యలక్ష్మి, డీటీ రంగారావు, ట్రైబల్ వెల్ఫేర్ జేఈ ధృవ కుమార్, వీఆర్వో కొండబాబు, రెవిన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

మావోయిస్టు ప్రభావిత ప్రాంతంలో ఎస్ఐ పర్యటన

విశాలాంధ్ర - సీలేరు: గంజాయి, మావోయిస్టు ప్రభావిత ప్రాంతాలైన రంపురం, హరిపురం, జి.నేరెడుపల్లి, రాళ్లగడ్డ, పెద్దగొంది, పెట్రాయ్, నిమ్మచెట్టు, చినగంగవరం గ్రామంలో సీలేరు ఎస్సై జె.రామకృష్ణ పర్యటించారు. ఈ సందర్భంగా గిరిజనుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ గంజాయి పంటలకు దూరంగా ఉండి ప్రత్యామ్నాయంగా పోలీసు యంత్రాంగం సరఫరా చేసినటువంటి పంటలపై దృష్టిసారించాలన్నారు. అదే విధంగా యువతకు కల్పిస్తున్నటువంటి ఉద్యోగ అవకాశాలు గురించి వివరిస్తూ గంజాయి సాగు, రవాణాకు దూరంగా ఉండాలని సూచించారు. అసాంఘిక శక్తులకు దూరంగా ఉండి గ్రామాల అభివృద్ధికి ముందుకు వచ్చి సహకరించాలని కోరారు. అనంతరం ఉచితమంగా మందులు, యువతగా వాలీబాల్ కిట్లు పంపిణీ చేశారు.

వైసీపీ దిగజారుడు రాజకీయానికి నిదర్శనం

మాజీ మంత్రి కిడారి శ్రావణ్

విశాలాంధ్ర - అరకులోయ: వైసిపి పార్టీ దిగజారుడు రాజకీయానికి నిదర్శనం చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టు అని మాజీ మంత్రి కిడారి శ్రావణ్‌కుమార్ అన్నారు. సోమవారం అరకులోయ మండలంలోని సుంకర మెట్ట పంచాయతీ కిన్నం గూడ గ్రామంలో తెలుగుదేశం పార్టీ అరకు మండల అధ్యక్షుడు బాబురావు ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టుకు నిరసనగా తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలతో కలిసి అక్రమ అరెస్ట్ కోసం ప్రజలకు తెలియజేస్తూ ఇంటింటికీ తిరిగి బాబుతో నేను కార్యక్రమం చేపట్టింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న మాజీ మంత్రి కిడారి శ్రావణ్ కుమార్ మాట్లాడుతూ ప్రజాస్వామ్యానికి ఇది చీకటి రోజులని ఆంధ్ర ప్రదేశ్ చరిత్రలో అత్యధిక కాలం ముఖ్యమంత్రిగా పని చేసిన చంద్రబాబు నాయుడు అక్రమ కేసులు బనాయించి అరెస్ట్ చెయ్యడం దారుణమన్నారు. తెలుగు ప్రజల యొక్క ఉనికిని ప్రపంచానికి చాటి చెప్పిన చంద్రబాబు గారిపై ఆధారాలు లేని కేసులు బనాయించి అరెస్ట్ చెయ్యడం దుర్మార్గమైన చర్య. ఇది ప్రపంచంలో ఉన్న ప్రతి తెలుగు వారికి జరిగిన అవమానమని తెలుగుదేశం పార్టీకి ప్రజల్లో పెరుగుతున్న ఆదరణ చూసి ఓర్చుకోలేక ఆసహనంతో ఈ వైసీపీ జగన్ ప్రభుత్వం విధంగా అరెస్ట్ చెయ్యడం పిరికిపంద చర్యనని ఎవరెన్ని కుట్రలు చేసినా చంద్రబాబు కడిగిన ముత్యంలా అక్రమ అరెస్టును చేదించుకొని వస్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు బాబురావు, మాజీ వైస్ ఎంపీపీ పొద్దు అమ్మన్న, క్లస్టర్ ఇంచార్జీ లు సాయిరాం రమేష్, యూనిట్ ఇంచార్జీ లు ద్రౌపతి కళావతి, అప్పలరాజు మహిళలు సౌజన్య, రాధిక తదితరులు పాల్గొన్నారు.

ఐసిఐసిఐ 'ఫెస్టివ్ బొనాంజా' ప్రారంభం

విశాలాంధ్ర - విశాఖ సిటీ: పండుగ సీజన్ ప్రారంభంతో తమ కస్టమర్‌లకు అద్భుతమైన ఆఫర్‌లు, డిస్కౌంట్‌లు మరియు రూ.26,000 వరకు క్యాష్‌బ్యాక్‌లతో 'ఫెస్టివ్ బొనాంజా'ను ప్రారంభించినట్లు ఐసిఐసిఐ బ్యాంక్ ప్రకటించింది. ఐసిఐసిఐ బ్యాంక్ క్రెడిట్/డెబిట్ కార్డులు, ఇంటర్నెట్ బ్యాంకింగ్, యూపీఐని రూపే క్రెడిట్ కార్డ్‌లు ద్వారా ఉపయోగించడం, కార్డ్‌లెస్ ఈఎంఐ ద్వారా కస్టమర్‌లు తమకు ఇష్టమైన బ్రాండ్‌ల నుండి వివిధ వస్తువులను కొనుగోలు చేయడం ద్వారా ఈ ప్రయోజనాలను పొందవచ్చు. ఈ ఆఫర్‌లు బ్యాంక్ క్రెడిట్/డెబిట్ కార్డ్‌లను ఉపయోగించిన ఎడల నో-కాస్ట్ ఈఎంఐల రూపంలో కూడా కస్టమర్‌లకు అందుబాటులో ఉంటాయి. పండుగ సీజన్‌లో కస్టమర్‌ల వివిధ అవసరాలను తీర్చడానికి బ్యాంక్ ఈ ఆఫర్‌లను ప్రత్యేకంగా తీర్చిదిద్దింది.

శౌర్యజాగరణ యాత్ర



విశాలాంధ్ర - రాజవొమ్మంగి: అయోధ్య రామాలయం ప్రారంభోత్సవం సందర్భంగా రామలయానికి చెందిన స్వాములు ఆంజనేయ విగ్రహంతో గ్రామగ్రామానికి శౌర్యజాగరణ యాత్ర చేస్తున్నారు. ఈ సందర్భంగా ఆత్మానంద స్వామిజీ మాట్లాడుతూ వచ్చే జనవరి 22న అయోధ్యలో రాములవారి విగ్రహ ప్రతిష్ఠ జరుగుతున్న సందర్భంగా రాముడి దేవాలయం ఉన్న ప్రతి గ్రామానికి చేరుకొని ఈ విషయం తెలియజేస్తు న్నామని తెలిపారు. వీరి వెంట భజరంగ్ దళ సభ్యులు బావన్నారాయన, బి.గుప్తా, పి.శేషగిరి, కృష్ణవేణి, తదితరులు ఉన్నారు.

వైసీపీ ప్రజాప్రతినిధుల సభకు తరలివెళ్ళిన నాయకులు

విశాలాంధ్ర - రాంబిల్లి: విజయవాడలో సోమవారం జరిగిన ప్రతినిధుల సభ నేపథ్యంలో యలమంచిలి నియోజకవర్గం రాంబిల్లి మండల జెడ్పిటిసి దూళి నాగరాజు, మండల వైసీపీ కన్వీనర్ పిన్నమరాజు రాధా సుందర సుబ్బరాజు (కిషోర్ బాబు), మండల మాజీ కన్వీనర్ గొట్టిముక్కల శ్రీనుబాబు, మండల సచివాలయ కన్వీనర్ కొవిరి రామకృష్ణ తదితర నేతలు తరలివెళ్లారు.

తమ ఫ్లాగ్ షిప్ పోర్టబుల్ ఎస్ఎస్‌డి టి9ని విడుదల చేసిన సాంసంగ్

విశాలాంధ్ర - విశాఖ సిటీ: భారతదేశపు అతి పెద్ద వినియోగదారు ఎలక్ట్రానిక్స్ బ్రాండ్ సాంసంగ్ తమ ఎక్స్‌టర్నల్ స్టోరేజ్ డివైజ్, పోర్టబుల్ సాలిడ్-స్టేట్ డ్రైవ్ (ఎస్ ఎస్ డీ) టీ9ను పరిచయం చేసింది. ఇది స్టోరేజ్ ఆప్షన్స్ 4 టీబీ వరకు అందిస్తుంది. వేగవంతమైన డేటా ట్రాన్స్‌ఫర్ వేగాన్ని కావలసినంత స్టోరేజ్ సామర్థ్యాన్ని అందిస్తుంది. యూజర్స్‌కు కావలసిన నమ్మకం, సౌకర్యాన్ని నిర్ధారిస్తుంది. టీ9 నాజూకైన డిజైన్‌తో పాటు, మెరుపు వేగంతో యూఎస్బీ 3.2 జెన్ 2 2 ఇంటర్ ఫేస్‌ను కలిగి ఉంది. 2,000 ఎంబీ/ఎస్ రీడ్/రైట్ వేగాల వరకు పెరిగిన ఉత్పాదకతను అందిస్తుందని కంజ్యూమర్ ఎలక్ట్రానిక్స్ ఎంటర్ ప్రైజ్ బిజినెస్ శామ్ సంగ్ ఇండియా వైస్ ప్రెసిడెంట్ పునీత్ సేథీ అన్నారు.

ఆర్ఎంపీ ఆసుపత్రులు సీజ్

ప్రభుత్వ ఆసుపత్రిలో క్యూలో రోగులు

విశాలాంధ్ర - వి.ఆర్.పురం: మండలంలోని పలు ఆర్ఎంపిలు నిర్వహిస్తున్నటువంటి వైద్యశాలలపై అధికారులు ఆకస్మికంగా తనిఖీలు నిర్వహించి సీజ్ చేయడం వలన రేకపల్లిలోని ప్రభుత్వ ఆసుపత్రి ముందు సోమవారం రోగులు క్యూ కట్టారు. మెడికల్ ఆఫీసర్లు డాక్టర్ అనిల్, డాక్టర్ ధనలక్ష్మి సుమారు 190 మందికి పైగా రోగులకు పరీక్షలు నిర్వహించారు. డెంగ్యూ, మలేరియా జ్వరాల రక్త పరీక్షలను ల్యాబ్ టెక్నీషియన్ మీనా చేశారు.

వ్యర్థాలను డస్ట్ బిన్‌లో వేయడం మన బాధ్యత

విశాలాంధ్ర - మారేడుమిల్లి: మారేడుమిల్లి పర్యాటక ప్రదేశాల్లో మన బాధ్యత ఫౌండేషన్ అధ్యక్షుడు గార అజయ్ కుమార్ ఆధ్వర్యంలో ఆదివారం పర్యావరణ పరిరక్షణలో భాగంగా వ్యర్థాలను డస్ట్ బిన్‌లో వేయడం మన బాధ్యత అనే కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో మారేడుమిల్లి నుండి వాలమూరు వరకు రోడ్డుకి ఇరువైపులా ఉన్న వ్యర్థాలను, టూరిస్ట్ ప్రదేశాలలో వాటర్ ఫాల్స్ పరిసరాల్లో ఉన్న వ్యర్థాలను తీసి డస్ట్ బిన్‌లో వేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో మారేడుమిల్లి ఎస్ఐ రాము, సారపు రాజన్న దొర, రామకృష్ణ దొర, రామన్న దొర, సత్తిబాబు, కిరణ్, నరేంద్ర, పద్మావతి, రాజు, శ్రీవిద్య, భవాని, శంకర్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

వర్చువల్ రియాలిటీపై గీతంలో వర్క్‌షాప్

విశాలాంధ్ర - మధురవాడ: సాంకేతిక రంగంలో వస్తున్న మార్పులలో వర్చువల్ రియాలిటీ ఒకటి అని విద్యార్థులు విఆర్‌పై అవగాహన పెంచుకుని అవకాశాలను విస్తృతం చేసుకోవాలని గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం ఎలక్ట్రికల్, ఎలక్ట్రానిక్స్, కమ్యూనికేషన్ విభాగాధి పతి ప్రొఫెసర్ జె.బి.సెవెన్త్ లైన్ పేర్కొన్నారు. ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఎలక్ట్రానిక్స్ అండ్ టెలికమ్యూనికేషన్ ఇంజనీర్స్(ఐ.ఇ.టి.ఇ) గీతం విద్యార్థి

విభాగం ఆధ్వర్యంలో సోమవారం జరిగిన వర్చ్యువల్ రియాలిటీపై వర్క్ షాప్‌ను ఆమె ప్రారంభించారు. వర్చ్యువల్ రియాలిటీ ప్రయ్మెజనాలు వివరించారు. కార్యక్రమంలో కంప్యూటర్ సైన్స్ ఇంజనీరింగ్ విభాగం అసిస్టెంట్ ప్రఫెసర్ డాక్టర్ ఎమ్.క్రాంతి కిరణ్, ఐ.ఇ.టి.ఇ ఫ్యాకల్టీ సలహాదారు డాక్టర్ పి.రాజు, కోఆర్డినేటర్లు డాక్టర్ ఎస్.శారద, విజయకుమార్ తదితరులు పాల్గొన్నారు.

11న జగనన్నకు చెబుదాం

విశాలాంధ్ర - యస్.రాయవరం: యస్. రాయవరంలో ఈ నెల 11 తేదీన జగనన్న చెప్పుదాం (స్పందన) కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తహశీల్దార్ విజయ కుమార్ తెలిపారు. బుధవారం జరిగే స్పందన కార్యక్రమంకు అనకాపల్లి జిల్లా కలెక్టర్ రవి పట్టన్ శెట్టి వస్తారని మండలంలో ప్రజలు తమ సమస్యలను తెలియజేయవచ్చని తెలిపారు. దీనిని ప్రజలు గమనించాలని కోరారు.

విశాలాంధ్ర
→ విశాఖపట్నం
→ అనకాపల్లి
→ అల్లూరి సీతారామరాజు

అనకాపల్లి జిల్లాను కరువు జిల్లాగా ప్రకటించాలి : ఏపీ రైతు సంఘం

విశాలాంధ్ర - చోడవరం : తీవ్ర వర్షాభావ పరిస్థితుల్లో అన్నదాతలను ఆదుకునేందుకు ప్రభుత్వం అనకాపల్లి జిల్లాను కరువు జిల్లాగా ప్రకటించాలి అని ఏ.పి.రైతు సంఘం డిమాండ్ చేస్తోంది. ఏ.పి.రైతు సంఘం అనకాపల్లి జిల్లా ప్రధాన కార్యదర్శి రెడ్డిపల్లి అప్పలరాజు ఆధ్వర్యంలో చోడవరంలో సోమవారం అనుబంధ రైతు సంఘాల ప్రతినిధులు, నాయకులతో అత్యవసర సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రెడ్డిపల్లి మాట్లాడుతూ ఏ.పి.లో ప్రతికూల వాతావరణం కారణంగా ఎండలు మండు తున్నాయని, ఆరుగాలం కష్టపడి పండించిన పంటకు గిట్టు బాటు ధర లేక రైతాంగం ఆత్మహత్యలకు గురవుతున్నారన్నారు. రైతులు పండించిన పంటకు ఎకరాకు పదివేల రూపాయలు రైతుకు సహాయం అందించాలని. ఒకేసారి రెండు లక్షల 50 వేల వరకు రుణమాఫీ చేయాలని ఇప్పటికే ప్రభుత్వానికి పలుమార్లు విన్నవించామన్నారు. ఎరువులు, విత్తనాలు పురుగు మందులు, సబ్సిడీపై అందజేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నను రైతు సమస్యల పట్ల నేటికీ పరిష్కారం జరగట్లేదని తెలిపారు. అదే విధంగా పాడి రైతులకు లీటరుకు 70 రూపాయలు ఇవ్వాలని ప్రభుత్వానికి తెలియజేసామన్నారు. రైతాంగం సమస్యలను నేటికీ పరిష్కారం కావడం లేదని, బహిరంగ మార్కెట్లో నకిలీ పురుగు మందులు, ఎరువులు ప్రైవేట్ షాపుల నుండి అమ్ముతున్నను అధికారులు పట్టించుకోకపోవడంతో రైతులకు తీవ్ర నష్టం వాటిల్లుతోందని తెలిపారు. అధికారులు జిల్లా వ్యాప్తంగా పురుగు మందుల షాపులపై తనిఖీలుచేయాలని అక్రమార్కుల షాపులపై కేసు నమోదు చేయాలని రైతు సంఘం డిమాండ్ చేస్తుంది. దీనికి సంబంధించి రేపు 15వ తేదీన అనకాపల్లి లో రైతు సంఘం ఆధ్వర్యంలో మొదట మహాసభను నిర్వర్తించి ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకొస్తామని, రైతులకు న్యాయం జరిగే వరకూ పోరాడుతామని తెలియజేశారు. తక్షణమే అనకాపల్లి జిల్లా ను కరువు జిల్లాగా ప్రకటించాలని రైతు సంఘం ప్రధాన కార్యదర్శి రెడ్డిపల్లి అప్పలరాజు డిమాండ్ చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో చెరుకు రైతు సంఘం జిల్లా అధ్యక్షులు వే వెంకటరమణ (కాసుబాబు), రైతు సంఘం నాయకులు నరాలశెట్టి సత్యనారాయణ గారు గణేష్ పాల్గొన్నారు.

5వ వార్డులో నీటి కష్టాలకు ఇక సెలవు : కార్పొరేటర్ మొల్లిహేమలత

విశాలాంధ్ర - మధురవాద : జీవీఎంసీ ఐదవ వార్డులో నీటి కష్టాలు తీరనున్నాయని దానికి నాందిగా చేతి బోర్లు ఏర్పాటు చేస్తున్నట్లు ఆ వార్డు కార్పొరేటర్ మొల్లి హేమలత తెలిపారు. గత కౌన్సిల్ సమావేశాలలో వార్డులో త్రాగునీటి ఇబ్బందులు గురించి ప్రస్తావించగా చేతి పంపు బోర్లు మంజూరు అయ్యాయి. అందులో భాగంగా సోమవారం వైయస్సార్కాలనీ ,స్వాతంత్ర నగర్, జే ఎన్ ఎన్ యు ఆర్ ఎమ్ పిపి 2 కాలనీలలో నీటి ఎద్దడి ఉన్న ప్రాంతాలలో చేతివంపు బోర్లులు వేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ మాట్లాడుతూ వార్డులో త్రాగునీటి సమస్య ఉన్న ప్రాంతాలను గుర్తించడం జరిగిందని, ఆయా ప్రాంతాల్లో ఈ చేతి పంపు బోర్ల వేయడం జరుగుతుందని, ఇంకా వార్డులో చాలా చోట్ల త్రాగునీటి పైపు లైన్లు, చేత పంపు బోర్లు అవసరం ఉందని వాటి గురించి కూడా మేయర్, కమిషనర్ దృష్టికి తీసుకెళ్లానని అవి కూడా తొందరలోనే మంజూరు అవుతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్డు ఉపాధ్యక్షులు వియ్యపు నాయుడు, ఓలేటి శ్రావణ్, నూకరాజు, ఐటిడీపీ మాదాల విజయ్, మోహన్, మహమ్మద్ అలీ, మురళి,కోళ్ల వెంకటేష్, పిళ్ళా అప్పన్న, కందుల సత్యనారాయణ, పెంటరావు, చందు, ప్రవీణ్, రామకృష్ణ, అరుణ, లక్ష్మి, శ్రావణి,వార్డులో గల కాలనీ మహిళలు పెద్దలు వ తదితరులు పాల్గొన్నారు.

అంగన్వాడి పోస్టులకు అభ్యర్థుల ఎంపిక

విశాలాంధ్ర - రంపచోడవరం : రంపచోడవరం, చింతూరు డివిజన్లో పరిధిలో గల ఖాళీగా ఉన్న అంగన్వాడి కార్యకర్తలు. అంగన్వాడి వర్కర్ల 24 పోస్టులకు దరఖాస్తు చేసుకున్న అభ్యర్థుల అర్హతలను బట్టి ఎంపిక చేయడం జరుగుతుందని రంపచోడవరం ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి సూరజ్ గనోరే పేర్కొన్నారు. సోమవారం అంగన్వాడీ కార్యకర్తలు, ఆయా పోస్టులకు ఇంటర్వ్యూలు నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రంపచోడవరం డివిజన్లోని రెండు అంగన్వాడీ కార్యకర్తల పోస్టులకు 12 దరఖాస్తులు రావడం జరిగిందని. అంగన్వాడి ఆయా12 పోస్టులు 38 దరఖాస్తులు, అదేవిధంగా రంపచోడవరం డివిజన్లోని మూడు మినీ అంగన్వాడీ పోస్టు లకు ఎనిమిది దరఖాస్తులు రావడం జరిగిందన్నారు. చింతూరు డివిజన్లోని రెండు అంగన్వాడీ కార్యకర్తల పోస్టులకు ఏడు దరఖాస్తులు. నాలుగు అంగన్వాడీ ఆయా పోస్టులకు ఒక దరఖాస్తు రావడం జరిగిందని అదేవిధంగా రంపచోడవరం. చింతూరు డివిజన్లలో మొత్తం 24 పోస్టులకు 68 దరఖాస్తులు రావడం జరిగిందని ఆయన తెలిపారు. ఈ రెండు డివిజన్లోని 24 పోస్టులకు ప్రభుత్వ నిబంధనల ప్రకారం అర్హత గల అభ్యర్థులకు ఎంపిక చేయడం జరుగుతుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ పిడి ఎన్ సూర్య లక్ష్మి, వైద్యాధికారి జి శిరీష, సిడిపిఓలు ప్రసన్న లక్ష్మి. సిహెచ్ లక్ష్మి.దీప్తి. జిల్లా శిశు సంక్షేమ శాఖ కార్యాలయ పరిపాలన అధికారి రామచంద్ర మూర్తి తదితరులు పాల్గొన్నారు

విశ్రాంతి ప్రధానోపాధ్యాయురాలు మృతి

విశాలాంధ్ర - కోటవురట్ల : మండలంలో వివిధ పాఠశాలలో ఉపాధ్యాయురాలుగా ప్రధాన ఉపాధ్యా యురాలుగా తమ ఉత్తమ సేవలను అందించి, ఎంతోమంది విద్యార్థులను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దిన మట్ల సలోమి (85) వృద్ధాప్యం రీత్యా సోమవారం తన స్వగృహములో మృతి చెందారు. సలోమి క్రమశిక్షణతో కూడిన విద్యను పిల్లలకు అందించడంతో ఆమె వద్ద విద్యను అభ్యసించిన వారంతా ప్రస్తుతం ఉన్నత స్థానాల్లో స్థిరపడ్డారు. ఉత్తమ ఉపాధ్యాయురాలుగా తమ సేవలను అందించి తోటి ఉపాధ్యాయులకు మార్గ దర్శకంగా నిలిచారు.ఉపాధ్యాయ వృత్తిలో ఆమె 40 సంవత్సరాలు సర్వీస్ పూర్తి చేసుకుని ప్రస్తుతం ఇంటివద్ద కుటుంబ సభ్యులతో గడుపుతున్నారు. వృద్ధాప్యం పైబడడంతో ఆమె మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. సలోమి మృతి పట్ల పలువురు ఉపాధ్యాయులు, ఉపాధ్యాయ యూనియన్ నాయకులు తమ ప్రగాఢ సంతాపం తెలియజేశారు.

'స్పందన' సమస్యలు పరిష్కారం

విశాలాంధ్ర - రంపచోడవరం : స్పందన దరఖాస్తులకు సంబంధించి ఏజెన్సీ మారుమూల గ్రామాలకు సంబంధించిన కొన్ని సమస్యలు వెంటనే పరిష్కరించి మరికొన్ని సమస్యలకు సంబంధించిన దరఖాస్తులను పరిష్కార మార్గాల అన్వేషించి సమస్యలు పరిష్కారం కొరకు సంబంధిత అధికారులకు పంపడం జరుగుతుందని రంపచోడవరం సబ్ కలెక్టర్ శుభం బన్సల్ పేర్కొన్నారు. సోమ వారం స్థానిక ఐటిడిఎ సమావేశపు హాలులో వివిధ శాఖలకు సంబంధించిన అధికారులతో స్పందన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ ఈవారం సుమారు 56 దరఖాస్తులు రావడం జరి గిందన్నారు. భూములకు సంబం ధించిన దర ఖాస్తులు ఎక్కువగా రావడం జరిగిందన్నారు.

ఆసుపత్రి సూపరింటెండెంట్‌గా విక్రమ్

బాధ్యతలు స్వీకరించిన సూపరింటెండెంట్

విశాలాంధ్ర - చింతపల్లి : స్థానిక ప్రాంతీయ ఆసుపత్రి సూపరింటెండెంట్ గా వైద్యాధికారి విక్రమ్ నియమితులయ్యారు. కాకినాడ జిల్లా తాళ్ళరేవు సామాజిక ఆసుపత్రిలో సూపరిండెంట్‌గా విధులు నిర్వర్తించిన ఆయనను పదోన్నతిపై చింతపల్లి ఏరియా ఆసుపత్రి సూపరిండెంట్ గా రాష్ట్ర ప్రభుత్వం నియమించింది. దీంతో ఆయన సోమవారం బాధ్యతలు చేపట్టారు. ఇప్పటివరకు చింతపల్లి ఏరియా ఆసుపత్రి ఇన్చార్జి సూపరిండెంట్ గా డాక్టర్ రుక్మిణి నుంచి ఆయన బాధ్యతలు స్వీకరించారు. బాధ్యతలు స్వీకరించిన ఆయన ఆసుపత్రి సిబ్బందితో కలిసి రోగులు చికిత్స పొందుతున్న వార్డులతో పాటుగా ల్యాబ్ రూములను కూడా సందర్శించి క్షుణ్ణంగా పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఏజెన్సీ ప్రాంతంలో పనిచేయడం చాలా సంతోషంగా ఉందని, రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు తన వంతు కృషి చేస్తానని, ఆసుపత్రి సిబ్బందితో పాటు రోగులు, చింతపల్లి గ్రామ ప్రజలు, మండల స్థాయి అధికారులు, ప్రజా ప్రతినిధులు తనకు సహాయ సహకారాలు అందించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఇన్చార్జి మాజీ సూపరిండెంట్ రుక్మిణి, వైద్యాధికారులు ఇందిరా ప్రియాంక, లావణ్య, ల్యాబ్ టెక్నీషియన్ అనిల్ కుమార్, ఆస్పత్రి సిబ్బంది పాల్గొన్నారు.

వంచంగిలో 'జగనన్న ఆరోగ్య సురక్ష'

విశాలాంధ్ర - రాజవొమ్మంగి : జగనన్న ఆరోగ్య సురక్ష మెడికల్ క్యాంపు రాజవొమ్మంగి మండలం వంచంగి సచివాలయ ఆవరణలో నిర్వహించడం జరిగిందని తహసీల్దార్ సుబ్రహ్మణ్యాచారి తెలిపారు. ఎంపిపి శ్రీమతి గోము వెంకటలక్ష్మి గారి ఆధ్వర్యంలో 261 మంది కి ఉచిత వైద్య సేవలు అందించారని తెలిపారు,ఈ కార్యక్రమంలో సర్పంచ్ లు కుంద్రు కాంతం మరియు తొంటా అదిరాజు జడ్డంగి డాక్టర్ సేవసుజి,లాగరాయి డాక్టర్ రవీంద్ర, గర్భిణీ వ్యాధి నిపుణులు డాక్టర్ మౌనిక,జనరల్ స్పెషలిస్ట్ ధర్మ కిషోర్, అసిస్టెంట్ నానాజీ సేవలు అందించారు, వీరితోపాటు జడ్డంగి హాస్పిటల్ సిబ్బంది, అంగన్వాడీ సూపెర్వైజర్ మరియు అంగన్వాడీ టీచర్లు,వంచంగి సచివాలయం సిబ్బంది, వాలంటీర్స్ తదితరులు పాల్గొని సేవలందించారు.

అప్పలనాయుడు సేవలు మరువలేనివి

ఎమ్మెల్యే కన్నబాబు

విశాలాంధ్ర - మునగపాక : మల్ల అప్పలనాయుడు సేవలు మరువలేనివని ఎమ్మెల్యే యు. వి. రమణ మూర్తి రాజు (కన్నబాబు) కొనియాడారు. మండలంలో నాగులపల్లి గ్రామంలో సోమవారం జరిగిన మల్ల అప్పలనాయుడు సంతాసభలో పాల్గొన్న ఆయన పై విధంగా స్పందించారు. కాగా కార్యక్రమానికి హాజరైన మాజీ ఎమ్మెల్సీలు పి. వీ. చలపతిరావు, బుద్ధ నాగ జగదీష్, జనసేన నియోజకవర్గం ఇంచార్జ్ సుందరపు విజయ్ కుమార్, టిడిపి ఇన్చార్జ్ ప్రగడ నాగేశ్వరరావు, మల్ల సురేంద్రలు మాట్లాడుతూ నాగులపల్లి గ్రామానికి గౌరీ పరమేశ్వరుల గుడి నిర్మాణానికి, ఫైనాన్స్ రంగంలో నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు, జగ్గయ్యపేట అగ్రహారంలో వాటర్ ట్యాంకు, రెండు సులబ్ కాంప్లెక్స్ నిర్మాణానికి తన సొంత సొమ్ము లక్ష రూపాయలు కట్టి 20 లక్షలు నిధులు రాబట్టారు, అలాగే గ్రామానికి తాడుపెద్దు కొనుగోలు చేసి, అచ్చిపోత నిర్మాణానికి, గౌరవ వేతనం తీసుకోకుండా ఆ సొమ్మును పేద ప్రజలకు వస్త్ర దానం, మెడికల్ క్యాంపు నిర్వహించే వారు వారని అన్నారు .ఈ కార్యక్రమంలో వారి కుమారులు మల్ల భవాని శంకర్, మల్ల చంద్రశేఖర్, డా. మల్ల హరిప్రసాద్, మల్ల లోకేష్ కార్తీక్,, మల్ల అవినాష్, అశ్విన్, శ్రీహాస్, మద్దాల కృష్ణ, మద్దాల ఈశ్వరరావు, మల్ల అప్పలనాయుడు, సర్పంచ్ జామి చిన్నమ్మలు, ఎంపీటీసీలు మల్ల కాశి సురేష్, సిహెచ్ దేవి, మల్ల ఉమా మహేశ్వరరావు, అధిక సంఖ్యలో అప్పలనాయుడు అభిమానులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

సియోమి ఇండియా తాజా ప్రచారం విడుదల

విశాలాంధ్ర - విశాఖ సిటీ : దేశంలో అత్యంత నమ్మకమైన స్మార్ట్‌ఫోన్ ఎక్స్ ఏఐఓటీ బ్రాండ్ సియోమి ఇండియా టెక్‌సే స్మార్ట్ దిల్‌సే స్మార్ట్ థీమ్‌తో ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న "ఎంఐతో దీపావళి" పండుగ ప్రచారం యొక్క తాజా ఎడిషన్‌ను ప్రకటించింది. సియోమి బ్రాండ్ అంబాసిడర్లుగా దిశా పటానీ, పంకజ్ త్రిపాఠిలు వినియోగదారులకు మార్గనిర్దేశం చేయడానికి సియోమి యొక్క "స్మార్ట్ ఏంజెల్స్"గా సిద్ధమయ్యారని సియోమి ఇండియా చీఫ్ మార్కెటింగ్ ఆఫీసర్ అనూజ్ శర్మ చెప్పారు. దిశా పటానీ, పంకజ్ త్రిపాఠి వినియోగదారుల హృదయాలను మనస్సులను గెలుచుకోవాలనే సియోమి యొక్క లక్ష్యాన్ని ఖచ్చితంగా ప్రతిబింబిస్తుందన్నారు.

దేవి నవరాత్రి ఉత్సవాల పందిరి రాట

విశాలాంధ్ర - పరవాద : వెన్నెలపాలెం హనుమాన్ కాలనీలో దుర్గాదేవి శరన్నవ రాత్రి మహోత్సవా లకు జై హనుమాన్ యూత్ ఆధ్వర్యంలో ఏర్పాట్లను ప్రారంభించారు. ఈ మేరకు ఏర్పాట్లకు సంబంధించి ముహూర్తపు రాటను సోమవారం మాజీ మంత్రి బండారు సత్యన్నారాయణ మూర్తి సతీమణి మాధవీలత చేతుల మీదుగా వేశారు. ఈనెల 15వ తేదీ నుంచి 23 వరకూ దేవీ నవరాత్రి ఉత్సవాలు ఘనంగా నిర్వహించడానికి అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు యూత్ సభ్యులు తెలిపారు. ఈ సందర్భంగా నవరాత్రి వేడుకలకు సంబంధించిన గోడ పత్రికను ఆవిష్కరించారు. అలాగే భరణికం శివాలయం ఎదుట దుర్గాదేవి శరన్నవ రాత్రి ఉత్సవాల ఏర్పాట్లకు ముహూర్తపు పందిరి రాట వేశారు. గ్రామ పెద్దలు బొండా తాతారావు, దాట్ల గణేష్ రాజు, బొండా నాని తదితర పెద్దలు, మహిళలు చేతుల మీదుగా కార్యక్రమం నిర్వహించారు.

వైయస్సార్ బీమా అందించిన సర్పంచ్ పోలిరెడ్డి రాజబాబు

విశాలాంధ్ర - గొలుగొండ : మండలంలో కొత్త మల్లంపేట పంచాయతీ చెందిన ముదుర్తి సనారి అనారోగ్యంతో మృతి చెందడం కారణంగా అతని కుటుంబ సభ్యులకు తక్షణ సాయం కింద పదివేల రూపాయలు అందించడం జరిగిందని సర్పంచ్ పోలి రెడ్డి రాజబాబ తెలిపారు మృతుని కుటుంబ సభ్యులకు వైఎస్ఆర్ బీమా పథకంలో భాగంగా లక్ష రూపాయలు మంజూరు చేయడం జరుగుతుందని ఆయన తెలిపారు ఈ కార్యక్రమంలో బొట్టు ఏది నాయుడు సచివాలయ వెల్ఫేర్ అసిస్టెంట్ పోరాకుల రాజా వాలంటీర్ ఎన్ రమణ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు

లచ్చన్నపాలెంలో 'జగనన్న ఆరోగ్య సురక్ష'

విశాలాంధ్ర - మాకవరపాలెం : మండలంలో లచ్చన్న పాలెం గ్రామం లో సోమ వారం జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరం నిర్వహించారు ఈ శిబిరం కు హాజరైన రోగులకు వైద్యసేవలు అందించి మందులు పంపిణీ చేశారు ఈ కార్యక్రమం లో ఎంపీడీఓ అరుణశ్రీ వి ఆర్ ఓ శాంతాకుమారి ఎంఆర్‌సిఆర్ శ్రీనివాస్ పాల్గొన్నారు.

ముర్రు సోమునాయుడు మృతి

విశాలాంధ్ర - చీడికాద : మండలంలోని తురువోలు గ్రామనికి చెందిన టీడీపీ మాజీ గ్రామశాఖ అధ్యక్షుడు ముర్రు సోమునాయుడు సోమవారం ఆరోగ్యంతో మృతి చెందాడు విషయం తెలుసుకున్న మాడుగుల నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ నాయకులు పైలా ప్రసాదరావు అయన భౌతిక ఖాయానికి పూలమాల వేసి నివాళులర్పించారు కుటుంబ సభ్యులను పరామర్శించి తమ సంతాపం తెలియజేశారు ఈ కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షులు పోతల చిన్నంనాయుడు జిల్లా అధికార ప్రతినిధి రెడ్డి సన్యాసినాయుడు పాత్రుని సురేష్ పాల్గొన్నారు.

జీపీఎస్‌తో ఉపాధ్యాయ, ఉద్యోగ వర్గాల్లో తీరని నష్టం : యూటిఎఫ్ జిల్లా అధ్యక్షురాలు శ్రీలక్ష్మి

విశాలాంధ్ర - నర్సీపట్నం : యూటీఎఫ్ సభ్యత్వ క్యాంపెయిన్‌లో భాగంగా సోమవారం మండలంలోని పలు హై స్కూల్స్ ను యుటిఎఫ్ అనకాపల్లి జిల్లా అధ్యక్షురాలు వి. శ్రీలక్ష్మి ఆధ్వర్యంలో సందర్శించడం జరిగింది. విద్యా వ్యవస్థలో జరుగుతున్నటువంటి అనేక విషయాల మీద ఉపాధ్యాయులతో చర్చిస్తూ సభ్యత్వ క్యాంపెయిన్ కొనసాగింది. ముఖ్యంగా సిపిఎస్ రద్దు చేస్తానని గద్దెనెక్కిన ప్రభుత్వం రద్దు చేయకపోగా జిపిఎస్ అనే గుదిబండను ఉద్యోగ ఉపాధ్యాయ వర్గాల మీద మోపిందని ఆరోపించారు. దీనివలన ఉద్యోగ ఉపాధ్యాయ వర్గాలకు తీరని నష్టం వాటిల్లుతుందని కావున ఓల్డ్ పెన్షన్ స్కీం ని పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. ఉపాధ్యాయులుకు 9వతేదీ దాటినా నేటికీ సెప్టెంబర్ నెల జీతాలు చెల్లించకపోవడం చాలా దారుణం అని ఎంతోమంది కట్టాల్సిన నెలసరి వాయిదాలు (ఈఎంఐ లు) కట్టలేకపోవడం వలన అపరాధ రుసుములు, చెక్ బౌన్స్‌లు లాంటి

విపత్కర పరిస్థితులను ఎదుర్కోవాల్సి వస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇంకా 10%మంది ఉపాధ్యాయులకైతే నాలుగు నెలల నుండి జీతాలుకు నోచుకోలేని దుస్థితి నెలకొని ఉంది. ఉపాధ్యాయులకు రావాల్సిన పీఆర్సీ,డీఏ లాంటి అనేక రకాల బకాయిల పరిస్థితి అయితే చెప్పనక్కర్లేదు ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్నట్లుగా ఉందన్నారు. ప్రస్తుత పరిస్థితుల్లో ఉపాధ్యాయ సమాజం అంతా ఎంతో ఉత్తేజితులై భవిష్యత్ కార్యక్రమాల ఉద్యమ కార్యాచరణ లో పెద్ద ఎత్తున పాల్గొనుట ద్వారా చైతన్యం చూపాలని పిలుపునిచ్చారు. పాలకవర్గాల విద్యా విషయాల్లో బడుగు బలహీన వర్గాల ప్రజల పిల్లలకు నాణ్యమైన విద్య అందించుటలో చూపిస్తున్న ఉదాసీన వైఖరి ప్రస్ఫూటమవుతుందని దానికి ఉదాహరణ యే 117 జీవో అని,దానివలన ప్రాథమిక విద్యా వ్యవస్థ కునారిల్లి పోతుందని, కోట్లాది రూపాయలు వెచ్చించి నాడు నేడు పథకం ద్వారా సర్వాంగ సుందరంగా వందలాది పిల్లలతో కళకళ లాడే ప్రైమరీ స్కూల్స్ నేడు 3,4,5 తరగతులను సమీప హై స్కూల్స్ లో విలీనం చేయడం ద్వారా వెల వెల బోతున్నాయని కొన్ని చోట్ల అయితే పూర్తిగా మూతపడిన స్కూల్స్ కూడా ఉన్నాయని తెలిపారు. ఇలాంటి విషయాల మీద యుటిఎఫ్ ప్రధాన నినాదాలు అయినా అధ్యయనం అధ్యాపనం సామాజిక స్పృహలో భాగంగా సమాజంలో జరుగుతున్న అన్ని విషయాలను కూలంకషంగా అధ్యయనం చేసి సమాజాన్ని చైతన్యం చేస్తూ ఉంటుంది అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షురాలు గాయత్రి, యుటిఎఫ్ సీనియర్ నాయకులు స్పర్జన్ రాజు, బొట్టా రామకృష్ణ, జల్లూరు ప్రసాద్, చిట్టియ్య పాల్గొన్నారు.

ఆసుపత్రిలో నెలకొన్న సమస్యలపై సహకరించండి... సమస్యలను అధిగమిద్దాం

ప్రాంతీయ వైద్యాలయం సూపరిండెంట్ విక్రమ్

విశాలాంధ్ర - చింతపల్లి : ప్రజలతో పాటు పాత్రికేయులంతా సహకరిస్తే ఆసుపత్రిలో నెలకొన్న సమస్యలను అధిగమిద్దామని స్థానిక ప్రాంతీయ వైద్యాలయంలో సూపరిండెంట్‌గా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన డాక్టర్ టీ విక్రమ్ అన్నారు. ఆసుపత్రి సూప రిండెంట్‌గా నియ మించబడిన ఆయన సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా స్థానిక పాత్రికేయులతో సమావేశమైన ఆయన వైద్య ఆరోగ్య శాఖలో సమస్యలు ఎన్నో ఉంటాయని, వాటన్నింటినీ ఏకకాలంలో పరిష్కరించడం సాధ్యం కాకపోయినప్పటికీ స్థానికంగా ఉన్న ప్రజలు, పాత్రికేయుల సహకారం ఉంటే సమస్యలను తన దృష్టికి తీసుకువస్తే ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్లి పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. గర్భిణీలు వైద్యులు సూచించిన ప్రసవ సమయానికి 10 రోజులు ముందే బర్త్ వెయిటింగ్ హాల్ సద్వినియోగం చేసుకుంటే మన్యంలో డోలిమోతలను నియంత్రించేందుకు అవకాశం ఉంటుందని ఈ సందర్భంగా ఆయన అభిప్రాయం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పాత్రికేయులు ఎస్.వనరాజు, కే.కృష్ణ, వి.కోటి, షేక్ సత్తార్, డి.పవన్ పాల్గొన్నారు.

ప్రభుత్వ స్థలం ఆక్రమించిన వారిపై చర్యలు చేపట్టాలి

విశాలాంధ్ర - బుచ్చయ్యపేట : మండలంలో రాజం గ్రామంలో దళిత వర్గాల ప్రజలు కమ్యూనిటీ హాల్ నిర్మాణం కోసం కేటాయించుకున్న స్థలాన్ని ఆక్రమించుకున్న గ్రామ తలయారీ మీద చర్యలు చేపట్టాలని కోరుతూ రాజాం గ్రామానికి చెందిన ప్రజలు కలెక్టర్ వారి కార్యాలయం స్పందనలో ఫిర్యాదు చేశారు. వారికి మద్దతుగా ఆంధ్రప్రదేశ్ దళిత వేదిక , ఏపీ ఎస్సీ, ఎస్టీ, బిసి మైనార్టీల రాజ్యాధికార వేదిక నేతలు కార్యక్రమంలో పాల్గొని వారికి మద్దతు పలికారు .ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ దళిత వేదిక రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షులు అనకాపల్లి శ్రీనివాసరావు, రాజ్యాధికార వేదిక రాష్ట్ర కన్వీనర్ సూదికొండ మాణిక్యాలరావు మాట్లాడుతూ. బాధ్యతాయుతమైన గ్రామ తలయారిగా విధులు నిర్వహిస్తున్న వ్యక్తి అదే గ్రామంలో దళిత వర్గాల ప్రజలు కమ్యూనిటీ హాల్ నిర్మాణం కోసం కేటాయించుకున్న స్థలాన్ని ఆక్రమించి అక్రమంగా ఇంటి నిర్మాణం చేపట్టడమే కాకుండా దౌర్జన్యానికి పాల్పడడం అత్యంత దారుణమని అన్నారు. అధికారులు వెంటనే స్పందించి స్థలమును ఆక్రమించుకోవడం ప్రశ్నించిన ప్రజలపై దౌర్జన్యం చేయడం వంటి నేరములకు గాను రాజం గ్రామ తలయారి వీరాస్వామి మీద కఠిన చర్యలు తీసుకోవాలని దళిత వర్గాల భూములు స్థలాలకు రక్షణ కల్పించాలని విజ్ఞప్తి చేశారు. ఈ ఆక్రమణ సంఘటనపై పూర్తి స్థాయిలో దర్యాప్తు జరిపి సదరు వీరస్వామి ని తలయారి ఉద్యోగం నుంచి తొలగించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ దళిత వేదిక ఉత్తరాంధ్ర ఇంచార్జ్ ఉడింగల నాగేంద్ర కుమార్ , దళిత బహుజన శ్రామిక యూనియన్ అనకాపల్లి జిల్లా కన్వీనర్ కొల్లి సత్యారావు గ్రామస్తులు కుర్రం రమణ ,కుర్రం లక్ష్మి, కుర్రం ప్రసాద్, గొట్టల ఉష, గాడి సూర్య కళ, కుర్రం సత్యవతి, కుర్రం కుమారి, దళిత బహుజన వర్గాల ప్రజలు మహిళలు యువకులు పాల్గొన్నారు.

విజయవాడలో జరిగింది జగన్ రెడ్డి అలీబాబా 8వేల దొంగల సభ

మాజీ ఎమ్మెల్యే నియోజకవర్గ టీడీపీ ఇంఛార్జి పీలా

విశాలాంధ్ర బ్యూరో - అనకాపల్లి : టీడీపి ప్రభుత్వం హయాంలో ఫైబర్ నెట్ ప్రాజెక్టులో ప్రభుత్వం 30కోట్ల పెట్టుబడితో 900కోట్లు లాభం వచ్చిందని అలాంటప్పుడు అవినీతి ఎలా జరుగుతుందనీ మాజీ శాసన సభ్యులు నియోజకవర్గ టీడీపీ ఇంఛార్జి పీలా గోవింద సత్యనారాయణ ప్రశ్నించారు. విజయవాడలో జరిగింది జగన్ రెడ్డి అలీబాబా 8వేల దొంగల సభ అనీ ఆరోపించారు. నష్టాలు లేని ఫైబర్ నెట్ ప్రాజెక్టు, నిర్మించనీ అమరావతి ఇన్నర్ రింగ్ రోడ్డులో చంద్రబాబు, లోకేష్ లపై అక్రమ కేసులు పెట్టారు అని అన్నారు. విజయవాడ సభతో రాష్ట్రాన్ని ఎలా దోచుకోవాలో జగన్ రెడ్డి వైకాపా తమ నాయకులకు దిశానిర్దేశం చేశాడు అని ఆరోపించారు. జగన్ రెడ్డి వ్యవస్థలను మేనేజ్ చేసి చంద్రబాబుపై అక్రమ కేసులను బాణయిస్తున్నారని ఆరోపించారు. స్థానిక పార్టీ కార్యాలయంలో మీడియాతో మాట్లాడారు.రాష్ట్రంలో 144 సెక్షన్, పోలిసు యాక్టు-30 అమలులో ఉంటే విజయవాడ మీటింగ్ కు అనుమతి ఎలా ఇస్తారు అనీ డీజీపీనీ ప్రశ్నించారు. 1200వేల కోట్లు ప్రజాధనం భారతీ రెడ్డి కంపెనీలకు దోచిపెట్టారు అని ఆరోపించారు.కల్తీ మద్యం, నాటుసారా రాష్ట్రంలో ఎరులై పారుతుందనీ, కల్తీ మద్యం త్రాగి మరణించిన వారివి ముమ్మాటికీ ప్రభుత్వ హత్యలే అని అన్నారు. వైకాపా ప్రభుత్వమే కల్తీ మద్యం అమ్ముతుంటే ప్రజల ప్రాణాలకు రక్షణ ఎక్కడ? అని ప్రశ్నించారు. ఒక్క కల్తీ మద్యంలోనే జగన్ రెడ్డి అండ్ కో 41వేల కోట్ల రూపాయలను దోచేశారు అని అన్నారు. దేశంలోనే అతిపెద్ద ఆర్థిక నేరగాడు జగన్ మోహన్ రెడ్డి అనీ అన్నారు. ఈ కార్యక్రమంలో కశింకోట మండల పార్టీ అధ్యక్షుడు కాయల మురళి, క్లస్టర్ ఇంచార్జి తలారి కాశీ నాయుడు పాల్గొన్నారు.

బీఎస్పీ తోనే బహుజనులకు మేలు

విశాలాంధ్ర - నర్సీపట్నం : బహుజన సమాజ్ పార్టీ వ్యవస్థాపకులు మాన్యశ్రీ కాన్సిరాం 17వ వర్ధంతి సోమవారం జరిగింది. భారతదేశంలో బహుజన రాజ్యం తీసి రావడం ద్వారా బహుజన అందరికి మేలు జరుగుతుందన్నారు. అంబేద్కర్, పూలే కలలుగన్న ఆశయాలను సాధించడం కోసం తన సర్వస్వాన్ని ధారబోసిన వ్యక్తి కన్సిరాం అన్నారు. భారతదేశంలో బిఎస్పి పార్టీని నెలకొల్పి దాన్ని రాజ్యాధికారంలో రావడం కోసం ఉత్తరప్రదేశ్లో నాలుగు సార్లు సీఎం కైవసం చేసుకోవడం జరిగిందన్నారు. అలాగే భారతదేశంలో పార్లమెంట్‌ని కూడా కైవసం చేసుకున్న రోజే ఈ నిజమైన బహుజనులందరికి కూడా మేలు జరుగుతుందని ఆ దిశగా నర్సీపట్నం నియోజకవర్గంలో ఉన్నటువంటి బహుజన అందరూ కూడా కృషి చేయాలని ఈ రానున్న ఎలక్షన్‌లో బిఎస్పి పార్టీ ఏనుగు గుర్తుకు ఓటేసి ఈ భారత దేశంలో ఉన్నటువంటి మనువాదు పార్టీలు అయినటు వంటి బిజెపి ఆర్ఎస్ఎస్ కు వత్తాసు పలుకుతున్నటువంటి ఈ రాష్ట్రంలో టిడిపి వైసిపి జనసేనకు బుద్ధి చెప్పాలని ఈ సందర్భంగా నర్సీపట్నం నియోజకవర్గ ఇన్చార్జి బహుజన బొట్టా నాగరాజు పిలిపిన ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి నియోజక వర్గం కన్వీనర్ కొల్లు గంగాధర్ మాట్లాడుతూ పేదలకు న్యాయం జరగాలంటే అది బిఎస్పి పార్టీ ద్వారానే సాధ్యం అవుతుందని ఆ దిశగా జనాలు అందరూ ఆలోచించి బిఎస్పి పార్టీకి మద్దతు ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ నాయకులు నవీన్, జగదీష్, అప్పలనాయుడు, హేమ,లక్ష్మి, సత్తిబాబు పాల్గొన్నారు.

జిల్లా పరిషత్ పాఠశాలకు సేఫ్టీ గేట్లు వితరణ

విశాలాంధ్ర - మాకవరపాలెం : స్థానిక జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాల కు ఐదు సేఫ్టీ గేట్లు (25,000)వితరణ చేసారు. మాకవరపాలెం గౌతమి లలిత కళా శిక్షణ కేంద్రం వారు ఒక సేఫ్టిగ్జేటు ఏపీటీఎఫ్ మండల శాఖ యూనిట్ రెండు ఐరన్ సేఫ్టీ గేట్లు పంత ఆదినారాయణ దంపతులు రెండు ఐరన్ సేఫ్టీగేట్లు వితరణ చేసినట్లు ఏపీటీఎఫ్ అధ్యక్షులు శ్రీరామూర్తి తెలిపారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు అచ్యుతురామయ్య మాట్లాడుతూ పాఠశాలలో 14 గదులలోను ఐఎఫ్ బి ప్యానెల్ టీవీలు ఉండుటచే అన్ని గదులకు ఐరన్ గేట్లు అమర్చడం వలన కొంతవరకు దొంగతనాలు అరికట్టవచ్చని అన్నారు. అంతేకాకుండా ఏపీటీఎఫ్ మాకవరపాలెం యూనిట్ పాఠశాల అభివృద్ధికి ఎంతో కృషి చేస్తుందని ప్రధానోపాధ్యాయులు అన్నారు. ఈ కార్యక్రమంలో పి రంగరాజు జి ఆర్ ఎస్ ఎన్ రాజు ఎం శేషగిరిరావు ఎండికే జయలక్ష్మి పుష్పలత ఏవి రమణ పాల్గొన్నారు.